31. [(*)] (ఇబ్రాహీమ్) ఇలా అన్నాడు: "ఓ దైవదూతలారా! మరి మీరు వచ్చిన కారణమేమిటి?"

قَالَ فَمَا خَطْبُكُمْ اَيُّهَا الْمُرْسَلُوْنَ ﴿31﴾

32. వారన్నారు: "వాస్తవానికి, మేము అపరాధులైన జాతి వారి వైపునకు పంపబడ్డాము.

قَالُوْٓا اِنَّآ اُرْسِلْنَآ اِلٰى قَوْمٍ مُّجْرِمِيْنَ ﴿32﴾

33. "వారి మీద (కాల్చబడిన) మట్టి-రాళ్ళను కురిపించటం కోసం! [10]

لِنُرْسِلَ عَلَيْهِمْ حِجَارَةً مِّنْ طِيْنٍ ﴿33﴾

34. "నీ ప్రభువు తరఫు నుండి గుర్తువేయబడిన (రాళ్ళు); [11] మితిమీరి ప్రవర్తించేవారి కొరకు!"

مُّسَوَّمَةً عِنْدَ رَبِّكَ لِلْمُسْرِفِيْنَ ﴿34﴾

35. అప్పుడు మేము అందులో ఉన్న విశ్వాసులందరినీ బయటికి తీశాము. [12]

فَاَخْرَجْنَا مَنْ كَانَ فِيْهَا مِنَ الْمُؤْمِنِيْنَ ﴿35﴾

36. మేము అందు ఒక్క గృహం తప్ప! [13] ఇతర ముస్లింల (అల్లాహ్ కు విధేయుల) [14] గృహాన్ని చూడలేదు.

فَمَا وَجَدْنَا فِيْهَا غَيْرَ بَيْتٍ مِّنَ الْمُسْلِمِيْنَ ﴿36﴾

---

10) చూడండి, 11:82.

11) *ముసవ్వమతున్:* అంటే ప్రత్యేకించబడినవి.

12) వివరాలకు చూడండి, 11:77 మరియు 15:61.

13) ఆ ఇల్లు లూ'త్ ('అ.స.) యొక్క ఇల్లు. అతని ఇద్దరు కుమార్తెలు మరియు కొంత మంది విశ్వాసులు. అంతా కలసి దాదాపు 13 మంది మాత్రమే ఉంటారు. లూ'త్ ('అ.స.) భార్య వారితో చేరక, సత్య-తిరస్కారులలో చేరిపోతుంది.

14) ఒకరు దైవప్రవక్త ('స'అ.స.)ను ప్రశ్నిస్తారు: '**ఇస్లాం** అంటే ఏమిటి?' అతను ('స'అ.స.) అంటారు: '(i) *లా ఇలాహ ఇల్లల్లాహ్ (షహాదహ్)* సాక్ష్యం **పలకడం**, (ii) *నమా'జ్* స్థాపించడం, (iii) '*జకాత్* ఇవ్వడం, (iv) *రమ'దాన్* నెలలో ఉపవాసాలు ఉండటం మరియు (v) '*హజ్జ్* **ఆచరించడం**.' అని అంటారు, తరువాత '**ఈమాన్ (విశ్వాసం)** అంటే ఏమిటి?' అని ప్రశ్నిస్తే, అతను ('స'అ.స) అంటారు: '(1) అల్లాహ్ (సు.త.)ను విశ్వసించడం, (2) ఆయన దూత ('అ.స.)లను, (3) దివ్య గ్రంథాలను (4) ప్రవక్త ('అ.స.) లను, (5) పునరుత్థాన దినాన్ని, (6) *ఖద్ర్* [మంచి లేక చెడు ఏది సంభవించినా అల్లాహ్ (సు.త.) తరఫునుండేనని] విశ్వసించడం.' అంటే హృదయపూర్వకంగా ఈ విషయాలను నమ్మడమే *ఈమాన్*. అల్లాహ్ (సు.త.) ఆజ్ఞలను, విధులను పాటించడం *ఇస్లాం*. దీని ప్రకారం ప్రతి *మూ'మిన్*, *ముస్లిం* మరియు ప్రతి *ముస్లిం*, *మూ'మిన్*. (ఫ'త్హ్ అల్-ఖదీర్).
ఇక ఎవరైతే *మూ'మిన్* మరియు *ముస్లిం* పదాల మధ్య వ్యత్యాసం చూపుతారో, వారు అంటారు: 'ఖుర్ఆన్‌లో ఇక్కడ ఒకే రకమైన జనుల కొరకు *మూ'మిన్* మరియు *ముస్లిం* శబ్దాలు వాడబడ్డాయి. కాని వీటిమధ్య ఉన్న వ్యత్యాసాన్నిబట్టి ప్రతి *మూ'మిన్*, *ముస్లిం* అవుతాడు. కానీ ప్రతి *ముస్లిం*, *మూ'మిన్* అవటం అనివార్యం కాదు.' ఇబ్నె-కసీ'ర్, (చూ. జూనాగఢి-పే. 478, మలిక్ ఫహద్ ఖుర్ఆన్ ప్రింటింగ్ కాంప్లెక్స్, మదీనహ్ మునవ్వరహ్).

**37.** మరియు బాధాకరమైన శిక్షకు భయపడేవారి కొరకు, మేము అక్కడ ఒక సూచన (ఆయత్)ను వదలిపెట్టాము. [15]

وَتَرَكۡنَا فِيۡهَاۤ اٰيَةً لِّلَّذِيۡنَ يَخَافُوۡنَ الۡعَذَابَ الۡاَلِيۡمَ ؕ‏ ﴿37﴾

**38.** ఇక మూసా (గాథ)లో కూడ (ఒక సూచన వుంది) మేము అతనిని ఫిర్'ఔన్ వద్దకు స్పష్టమైన ప్రమాణంతో పంపినపుడు;

وَفِىۡ مُوۡسٰٓى اِذۡ اَرۡسَلۡنٰهُ اِلٰى فِرۡعَوۡنَ بِسُلۡطٰنٍ مُّبِيۡنٍ‏ ﴿38﴾

**39.** అతడు (ఫిర్'ఔన్, అధికార గర్వంతో) తన బలగాలతో సహా మరలిపోతూ ఇలా అన్నాడు: "ఇతడు మాంత్రికుడు లేదా పిచ్చివాడు!"

فَتَوَلّٰى بِرُكۡنِهٖ وَقَالَ سٰحِرٌ اَوۡ مَجۡنُوۡنٌ‏ ﴿39﴾

**40.** కావున మేము అతనిని మరియు అతని సైనికులను పట్టుకొని, వారందరినీ సముద్రంలో ముంచివేశాము మరియు దానికి అతడే నిందితుడు.

فَاَخَذۡنٰهُ وَجُنُوۡدَهٗ فَنَبَذۡنٰهُمۡ فِى الۡيَمِّ وَهُوَ مُلِيۡمٌ ؕ‏ ﴿40﴾

**41.** ఇక 'ఆద్ జాతివారిలో కూడా (ఒక సూచన వుంది): మేము వారిపై వినాశకరమైన గాలిని పంపినప్పుడు! [16]

وَفِىۡ عَادٍ اِذۡ اَرۡسَلۡنَا عَلَيۡهِمُ الرِّيۡحَ الۡعَقِيۡمَ‌ۚ‏ ﴿41﴾

**42.** అది దేనిపైనయితే వీచిందో, దానిని క్షీణింపజేయకుండా వదలలేదు. [17]

مَا تَذَرُ مِنۡ شَىۡءٍ اَتَتۡ عَلَيۡهِ اِلَّا جَعَلَتۡهُ كَالرَّمِيۡمِؕ‏ ﴿42﴾

**43.** మరియు స'మూద్ జాతివారి గాధలో కూడా (ఒక సూచన ఉంది). వారితో: "కొంత కాలం మీరు సుఖ-సంతోషాలను అనుభవించండి." అని అన్నాము. [18]

وَفِىۡ ثَمُوۡدَ اِذۡ قِيۡلَ لَهُمۡ تَمَتَّعُوۡا حَتّٰى حِيۡنٍ‏ ﴿43﴾

**44.** అప్పుడు వారు తమ ప్రభువు ఆజ్ఞను ఉపేక్షించారు. కావున వారు చూస్తూ ఉండగానే ఒక పెద్ద పిడుగు వారిమీద విరుచుకు పడింది.[19]

فَعَتَوۡا عَنۡ اَمۡرِ رَبِّهِمۡ فَاَخَذَتۡهُمُ الصّٰعِقَةُ وَهُمۡ يَنۡظُرُوۡنَ‏ ﴿44﴾

---

15) ఆ సూచన (గుర్తు), అంటే మృత సముద్రం.

16) చూడండి, 7:65.

17) ఆ గాలి ఎనిమిది రోజులు ఏడు రాత్రులు వీచింది. చూడండి, 69:7.

18) వారి కోరిక ప్రకారం వారికి ఒక ఆడ ఒంటె అల్లాహ్ (సు.త.) తరఫు నుండి, ఒక అద్భుత సూచనగా పంపబడితే, వారు దానిని చంపారు. అప్పుడు వారితో: 'ఇక మీరు మూడు రోజులు సుఖసంతోషాలను అనుభవించండి.' అని అనబడింది.

19) *'సా'ఇఖతున్:* అంటే ఒక పెద్దధ్వని, గర్జన లేక పిడుగు నుండి వచ్చే ధ్వనిలాంటిది. ఈ ధ్వని ఆకాశంలో నుండి వచ్చింది. భూమిలో భూకంపం కూడా వచ్చింది. చూ. 7:73-79.

فَمَا اسْتَطَاعُوْا مِنْ قِيَامٍ وَّمَا كَانُوْا مُنْتَصِرِيْنَ ﴿45﴾

**45.** అప్పుడు వారికి లేచి నిలబడే శక్తి కూడా లేక పోయింది మరియు వారు తమకు తాము సహాయము చేసుకోలేక పోయారు.

وَقَوْمَ نُوْحٍ مِّنْ قَبْلُ ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمًا فٰسِقِيْنَ ﴿46﴾

**46.** మరియు దీనికి ముందు నూ'హ్‌ జాతి వారిని కూడా (నాశనం చేశాము). నిశ్చయంగా, వారు కూడా అవిధేయులు.

وَالسَّمَآءَ بَنَيْنٰهَا بِاَيْىدٍ وَّاِنَّا لَمُوْسِعُوْنَ ﴿47﴾

**47.** మరియు ఆకాశాన్ని మేము (మా) చేతులతో నిర్మించాము. మరియు నిశ్చయంగా మేమే దానిని విస్తరింపజేయగల వారము.

وَالْاَرْضَ فَرَشْنٰهَا فَنِعْمَ الْمٰهِدُوْنَ ﴿48﴾

**48.** మరియు భూమిని మేము పరువుగా చేశాము, మేమే చక్కగా పరిచేవారము!

وَمِنْ كُلِّ شَيْءٍ خَلَقْنَا زَوْجَيْنِ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ﴿49﴾

**49.** మరియు మేము ప్రతి దానిని జంటలుగా సృష్టించాము – మీరు గ్రహించాలని.[20]

فَفِرُّوْٓا اِلَى اللّٰهِ ؕ اِنِّيْ لَكُمْ مِّنْهُ نَذِيْرٌ مُّبِيْنٌ ﴿50﴾

**50.** "కావున మీరు అల్లాహ్‌ వైపుకు పరుగెత్తండి. నిశ్చయంగా, నేను (ము'హమ్మద్‌) ఆయన తరఫు నుండి మీకు స్పష్టంగా హెచ్చరికచేసే వాడిని మాత్రమే!

وَلَا تَجْعَلُوْا مَعَ اللّٰهِ اِلٰهًا اٰخَرَ ؕ اِنِّيْ لَكُمْ مِّنْهُ نَذِيْرٌ مُّبِيْنٌ ﴿51﴾

**51.** "మరియు మీరు అల్లాహ్‌కు సాటిగా ఇతర దైవాన్ని నిలుపకండి! నిశ్చయంగా, నేను (ము'హమ్మద్‌), ఆయన తరఫు నుండి మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడిని మాత్రమే!"

كَذٰلِكَ مَآ اَتَى الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ مِّنْ رَّسُوْلٍ اِلَّا قَالُوْا سَاحِرٌ اَوْ مَجْنُوْنٌ ﴿52﴾

**52.** ఇదే విధంగా, వారికి పూర్వం గడచిన వారి వద్దకు ఏ ప్రవక్త వచ్చినా వారు: "ఇతను మాంత్రికుడు లేదా పిచ్చివాడు." అని అనకుండా ఉండలేదు.

---

20) అంటే ప్రతి దానిని జంటలుగా సృష్టించాము. ఆడ-మగలు, చీకటి-వెలుగులు, సూర్య-చంద్రులు, తీపి-చేదులు, రాత్రింబవళ్ళు, కీడు-మేలు, జీవన్మరణాలు, విశ్వాసంఅవిశ్వాసం, స్వర్గ-నరకాలు, జిన్నాతులు-మానవులు,మొదలైనవి. వీటన్నింటినీ సృష్టించిన వాడు అల్లాహ్‌ (సు.త.). ఆయన (సు.త.)కు ఎవరూ భాగస్వాములు లేరు. చూ. 36:36.

**53.** ఏమీ? ఈ విషయాన్ని వారు ఒండొకరికి తాకీదు చేసుకున్నారా? అలా కాదు! అసలు వారు తలబిరుసుతనంతో ప్రవర్తించే జనం!

اَتَوَاصَوْا بِهٖ ۚ بَلْ هُمْ قَوْمٌ طَاغُوْنَ ﴿٥٣﴾

**54.** కావున నీవు వారి నుండి మరలిపో, ఇక నీపై ఎలాంటి నిందలేదు.

فَتَوَلَّ عَنْهُمْ فَمَآ اَنْتَ بِمَلُوْمٍ ﴿٥٤﴾

**55.** మరియు వారిని ఉపదేశిస్తూ వుండు, నిశ్చయంగా ఉపదేశం విశ్వాసులకు ప్రయోజనకరమవుతుంది.

وَّذَكِّرْ فَاِنَّ الذِّكْرٰى تَنْفَعُ الْمُؤْمِنِيْنَ ﴿٥٥﴾

**56.** మరియు నేను జిన్నాతులను మరియు మానవులను సృష్టించింది, కేవలం వారు నన్ను ఆరాధించటానికే!

وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ ﴿٥٦﴾

**57.** నేను వారి నుండి ఎలాంటి జీవనోపాధిని కోరటం లేదు మరియు వారు నాకు ఆహారం పెట్టాలని కూడా కోరటం లేదు.

مَآ اُرِيْدُ مِنْهُمْ مِّنْ رِّزْقٍ وَّمَآ اُرِيْدُ اَنْ يُّطْعِمُوْنِ ﴿٥٧﴾

**58.** నిశ్చయంగా అల్లాహ్! ఆయన మాత్రమే ఉపాధి ప్రదాత, మహా బలవంతుడు, స్థైర్యం గలవాడు.[21]

اِنَّ اللّٰهَ هُوَ الرَّزَّاقُ ذُو الْقُوَّةِ الْمَتِيْنُ ﴿٥٨﴾

**59.** నిశ్చయంగా, దుర్మార్గానికి పాల్పడిన వారి పాపాల (శిక్ష) వారి (పూర్వ) సహచరుల పాపాల (శిక్ష) వంటిదే! కావున వారు, నన్ను (శిక్ష కొరకు) తొందరపెట్టే అవసరం లేదు!

فَاِنَّ لِلَّذِيْنَ ظَلَمُوْا ذَنُوْبًا مِّثْلَ ذَنُوْبِ اَصْحٰبِهِمْ فَلَا يَسْتَعْجِلُوْنِ ﴿٥٩﴾

**60.** కావున సత్య-తిరస్కారులకు వినాశం గలదు – వారికి వాగ్దానం చేయబడిన – ఆ దినమున!

فَوَيْلٌ لِّلَّذِيْنَ كَفَرُوْا مِنْ يَّوْمِهِمُ الَّذِيْ يُوْعَدُوْنَ ﴿٦٠﴾

*****

---

21) **అర్-ర'జ్జాఖు (18): *The All Provider,* ఉపాధి ప్రదాత.** The Sustainer, The supplier of the meansof subsistence సర్వపోషకుడు, జీవనోపాధిని ప్రసాదించేవాడు.

**అల్-ఖవియ్యు (54): *The All Strong,* బలాఢ్యుడు**, మహా బలవంతుడు, బలశాలి, The Owner of power. చూడండి, 11:66, 28:26, 42:19.

**అల్-మతీను (55): *The steadfast,* స్థైర్యవంతుడు.** Hard, Firm, దృఢమైనవాడు, పటిష్టవంతుడు, నిలకడ, స్థామం గలవాడు, ఇక్కడ ఒకేచోట వచ్చింది. పైవి అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లు.

***

# 52. సూరహ్ అ'త్-'తూర్

سُوْرَةُ الطُّوْرِ

*అ'త్-'తూరు:* ఒక పర్వతం పేరు. ఈ పదం **మొదటి** *ఆయత్‌లో* పేర్కొనబడింది. ఇందులో **49** *ఆయాతులున్నాయి.* అది సినాయి ద్వీపకల్పంలో ఉంది. ఆ పర్వతం మీదనే మూసా ('అ.స.)పై తౌరాత్ అవతరింపజేయబడింది. ఈ *సూరహ్* మధ్య **మక్కహ్** కాలంలో అవతరింపజేయబడింది. ఈ సమూహపు **7 (50-56)** *సూరాహ్‌లలో* ఇది **3** వది..

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

**1.** **'తూర్ పర్వతం** సాక్షిగా! [1]

وَالطُّوْرِ ①

**2.** వ్రాయబడిన గ్రంథం సాక్షిగా!

وَكِتٰبٍ مَّسْطُوْرٍ ②

**3.** విప్పబడిన చర్మ పత్రం మీద. [2]

فِىْ رَقٍّ مَّنْشُوْرٍ ③

**4.** నిత్యం, దాసులతో నిండుగా ఉండే గృహం (*బైత్ అల్-మ'అమూర్*) సాక్షిగా! [3]

وَّالْبَيْتِ الْمَعْمُوْرِ ④

**5.** పైకెత్తబడిన కప్పు (అంతరిక్షం) సాక్షిగా! [4]

وَالسَّقْفِ الْمَرْفُوْعِ ⑤

**6.** ఉప్పొంగే సముద్రం సాక్షిగా! [5]

وَالْبَحْرِ الْمَسْجُوْرِ ⑥

**7.** నిశ్చయంగా నీ ప్రభువు శిక్ష సంభవించనున్నది.

اِنَّ عَذَابَ رَبِّكَ لَوَاقِعٌ ⑦

---

1) ఈ 'తూర్ పర్వతం మీదనే మూసా ('అ.స.) అల్లాహ్ (సు.త.)తో మాట్లాడారు. దీని మరొక పేరు 'తూర్ సినాయి అని కూడా ఉంది.

2) *రఖ్ఖిన్:* Parchment, అంటే రాతకు అనువయ్యేటట్లు పదును చేసిన గొర్రె తోలు, చర్మ పత్రం, చర్మ పత్ర వ్రాత ప్రతి.

3) **బైతుల్-మ'అమూర్: 7వ** ఆకాశం మీద నున్న ఆలయం అక్కడ దైవదూతలు ('అ.స.) అల్లాహ్ (సు.త.) ఆరాధన చేస్తూ ఉంటారు. ప్రతి రోజూ అక్కడికి డెబ్బై వేల దైవదూతలు ('అ.స.) ఆరాధన కోసం వస్తారు. అయినా వారికి పునరుత్థాన దినం వరకూ రెండవ సారి దాని దర్శనం చేసే అవకాశం దొరకదు. *మ'అమూర్* అంటే నిండి ఉన్న ప్రదేశం. కాబట్టి కొందరు వ్యాఖ్యాతలు *బైతుల్ మ'అమూర్* అంటే మక్కహ్ లోని *క'అబహ్* అని కూడా అంటారు. ఎందుకంటే అది కూడా ఎల్లప్పుడు అక్కడికి ఆరాధన కొరకు వచ్చే ప్రజలతో నిండి ఉంటుంది.

4) చూడండి, 21:32.

5) చూడండి, 81:6.

مَّا لَهٗ مِنْ دَافِعٍ (8)

**8.** దానిని ఆదుకునే వాడు ఎవ్వడూ లేడు.

يَّوْمَ تَمُوْرُ السَّمَآءُ مَوْرًا (9)

**9.** ఆకాశాలు భయంకరంగా కంపించే రోజు!

وَّتَسِيْرُ الْجِبَالُ سَيْرًا (10)

**10.** మరియు పర్వతాలు దారుణంగా చలించినప్పుడు!

فَوَيْلٌ يَّوْمَىِٕذٍ لِّلْمُكَذِّبِيْنَ (11)

**11.** అప్పుడు ఆ రోజు, అసత్యవాదులకు వినాశం ఉంది.

الَّذِيْنَ هُمْ فِيْ خَوْضٍ يَّلْعَبُوْنَ (12)

**12.** వారు తమ అపసవ్యమైన విషయాలలో ఎగురుతూ దుముకుతూ ఉండేవారు!

يَوْمَ يُدَعُّوْنَ اِلٰى نَارِ جَهَنَّمَ دَعًّا (13)

**13.** వారు నరకాగ్నిలోకి నెట్టుతూ త్రోయబడే రోజు;

هٰذِهِ النَّارُ الَّتِيْ كُنْتُمْ بِهَا تُكَذِّبُوْنَ (14)

**14.** (వారితో ఇలా అనబడుతుంది): "మీరు అసత్యమని నిరాకరిస్తూ ఉండిన నరకాగ్ని ఇదే!

اَفَسِحْرٌ هٰذَآ اَمْ اَنْتُمْ لَا تُبْصِرُوْنَ (15)

**15.** "ఏమీ? ఇది మంత్రజాలమా? లేక దీనిని మీరు చూడలేక పోతున్నారా?

اِصْلَوْهَا فَاصْبِرُوْٓا اَوْ لَا تَصْبِرُوْا ۚ سَوَآءٌ عَلَيْكُمْ ؕ اِنَّمَا تُجْزَوْنَ مَا كُنْتُمْ تَعْمَلُوْنَ (16)

**16.** "దీనికి (నరకానికి) ఆహుతి అవండి. మీరు సహనం వహించినా, సహనం వహించక పోయినా, అంతా మీకు సమానమే! నిశ్చయంగా, మీ కర్మలకు తగిన ప్రతిఫలమే మీకు ఇవ్వబడుతున్నది."

اِنَّ الْمُتَّقِيْنَ فِيْ جَنّٰتٍ وَّنَعِيْمٍ (17)

**17.** నిశ్చయంగా, దైవభీతి గలవారు స్వర్గ వనాల, సుఖసౌఖ్యాలలో ఉంటారు.

فٰكِهِيْنَ بِمَآ اٰتٰىهُمْ رَبُّهُمْ ۚ وَوَقٰىهُمْ رَبُّهُمْ عَذَابَ الْجَحِيْمِ (18)

**18.** వారి ప్రభువు వారికి ప్రసాదించిన వాటిని హాయిగా అనుభవిస్తూ ఉంటారు. మరియు వారి ప్రభువు వారిని భగభగ మండే నరకాగ్ని శిక్ష నుండి కాపాడాడు.

كُلُوْا وَاشْرَبُوْا هَنِيْٓـًٔا ۢ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ (19)

**19.** (వారితో ఇలా అనబడుతుంది): "మీరు చేస్తూ వుండిన కర్మలకు ఫలితంగా హాయిగా తినండి త్రాగండి!"

**20.** వారు వరుసగా వేయబడిన ఆసనాల మీద, దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు. మరియు మేము అందమైన పెద్దపెద్ద కన్నులు గల సుందరీ మణులతో [6] వారి **వివాహం** చేయిస్తాము.

مُتَّكِـِٕيْنَ عَلٰى سُرُرٍ مَّصْفُوْفَةٍ ۚ
وَزَوَّجْنٰهُمْ بِحُوْرٍ عِيْنٍ ﴿٢٠﴾

**21.** మరియు ఎవరైతే **విశ్వసిస్తారో** మరియు వారి **సంతానం** వారు, విశ్వాసంలో వారిని **అనుసరిస్తారో**! అలాంటివారిని, వారి **సంతానంతో (స్వర్గంలో) కలుపుతాము.** [7] మరియు వారి కర్మలలో వారికి ఏ మాత్రం నష్టం కలిగించము. ప్రతీ వ్యక్తి తాను సంపాదించిన దానికి తాకట్టుగా ఉంటాడు. [8]

وَالَّذِيْنَ اٰمَنُوْا وَاتَّبَعَتْهُمْ ذُرِّيَّتُهُمْ
بِاِيْمَانٍ اَلْحَقْنَا بِهِمْ ذُرِّيَّتَهُمْ وَمَاۤ
اَلَتْنٰهُمْ مِّنْ عَمَلِهِمْ مِّنْ شَيْءٍ ۗ كُلُّ
امْرِئٍۢ بِمَا كَسَبَ رَهِيْنٌ ﴿٢١﴾

**22.** మరియు మేము వారికి వారు కోరే **ఫలాలను** మరియు **మాంసాన్ని** పుష్కలంగా ప్రసాదిస్తాము.

وَاَمْدَدْنٰهُمْ بِفَاكِهَةٍ وَّلَحْمٍ مِّمَّا
يَشْتَهُوْنَ ﴿٢٢﴾

**23.** అందులో (ఆ స్వర్గంలో) వారు ఒకరికొకరు (మధు) పాత్ర అందించుకుంటూ ఉంటారు; దాన్ని (త్రాగటం) వల్ల వారు వ్యర్థపు మాటలు మాట్లాడరు మరియు పాపాలు చేయరు. [9] (**1/8**)

يَتَنَازَعُوْنَ فِيْهَا كَاْسًا لَّا لَغْوٌ فِيْهَا
وَلَا تَاْثِيْمٌ ﴿٢٣﴾

**24.** * మరియు దాచబడిన ముత్యాల వంటి బాలురు, [10] వారి సేవకొరకు వారి చుట్టు ప్రక్కలలో తిరుగుతూ ఉంటారు.

وَيَطُوْفُ عَلَيْهِمْ غِلْمَانٌ لَّهُمْ
كَاَنَّهُمْ لُؤْلُؤٌ مَّكْنُوْنٌ ﴿٢٤﴾

---

6) '*హూరున్*: కొరకు చూడండి, 56:22, 55:56, 44:54, 38:52, 37:48.

7) దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: 'మానవుడు మరణిస్తే అతని కర్మలు ఆగిపోతాయి. మూడు విషయాల పుణ్య ఫలితం మరణించిన తరువాత కూడా దొరుకుతూ ఉంటుంది. (i) '*సదఖహ్ జారియహ్*, (ii) అతడు వదలిన జ్ఞానం – దేనితోనైతే ఇతరులు లాభం పొందుతూ ఉంటారో! (iii) సద్వర్తనులైన సంతానం – ఎవరైతే అతని కొరకు ప్రార్థిస్తూ ఉంటారో!' ('స. ముస్లిం).

8) ఇటువంటి ఆయత్‌కు చూడండి, 74:38.

9) చూడండి, 37:47 మరియు 56:19.

10) చూడండి, 56:17-18.

**25.** మరియు వారు ఒకరి వైపునకు మరొకరు మరలి ఇలా ప్రశ్నించుకుంటారు.

وَاَقْبَلَ بَعْضُهُمْ عَلٰى بَعْضٍ يَّتَسَآءَلُوْنَ ﴿25﴾

**26.** వారు ఇలా అంటారు: "వాస్తవానికి మనం ఇంతకు పూర్వం మన కుటుంబం వారి మధ్య ఉన్నప్పుడు (అల్లాహ్ శిక్షకు) భయపడుతూ ఉండేవారము.

قَالُوْٓا اِنَّا كُنَّا قَبْلُ فِيْٓ اَهْلِنَا مُشْفِقِيْنَ ﴿26﴾

**27.** "కావున నిశ్చయంగా, అల్లాహ్ మన మీద కనికరం చూపాడు మరియు మమ్మల్ని దహించే గాలుల శిక్ష నుండి కాపాడాడు.[11]

فَمَنَّ اللّٰهُ عَلَيْنَا وَوَقٰىنَا عَذَابَ السَّمُوْمِ ﴿27﴾

**28.** "నిశ్చయంగా, మనం ఇంతకు పూర్వం ఆయననే ప్రార్థిస్తూ ఉండేవారము. నిశ్చయంగా, ఆయన మహోపకారి,[12] అపార కరుణాప్రదాత!"

اِنَّا كُنَّا مِنْ قَبْلُ نَدْعُوْهُ ۭ اِنَّهٗ هُوَ الْبَرُّ الرَّحِيْمُ ﴿28﴾

**29.** కావున (ఓ ప్రవక్తా!) నీవు హితోపదేశం చేస్తూ వుండు. నీ ప్రభువు అనుగ్రహం వల్ల నీవు జ్యోతిష్యుడవు కావు మరియు పిచ్చి వాడవూ కావు.

فَذَكِّرْ فَمَآ اَنْتَ بِنِعْمَتِ رَبِّكَ بِكَاهِنٍ وَّلَا مَجْنُوْنٍ ﴿29﴾

**30.** లేదా? వారు: "ఇతను ఒక కవి ఇతని వినాశ కాలం కోసం మేము ఎదురు చూస్తున్నాము." అని అంటున్నారా?[13]

اَمْ يَقُوْلُوْنَ شَاعِرٌ نَّتَرَبَّصُ بِهٖ رَيْبَ الْمَنُوْنِ ﴿30﴾

**31.** వారితో ఇలా అను: "మీరు ఎదురు చూస్తూ ఉండండి, నిశ్చయంగా, నేను కూడా మీతో పాటు ఎదురుచూస్తూ ఉంటాను!"

قُلْ تَرَبَّصُوْا فَاِنِّيْ مَعَكُمْ مِّنَ الْمُتَرَبِّصِيْنَ ﴿31﴾

**32.** ఏమీ? వారి బుద్ధులు వారికి ఇవే ఆజ్ఞాపిస్తున్నాయా? లేక వారు తలబిరుసు తనం గల జనులా?[14]

اَمْ تَاْمُرُهُمْ اَحْلَامُهُمْ بِهٰذَآ اَمْ هُمْ قَوْمٌ طَاغُوْنَ ﴿32﴾

---

11) *సమూమున్:* అతి వేడిగల దహించేగాలి. నరకపుపేర్లలో ఇదికూడా ఒకటి.

12) **అల్-బర్రు (79): *The All Benign,* కృపాళువు**. The Truely Benign to His servants, Gentle, kind, The Most Subtle, మహోపకారి, కనికరుడు, సాధువైన వాడు, దయామయుడు. ఇది అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

13) *రైబున్:* అంటే అకస్మాత్తుగా జరిగే సంఘటన. **మనూనున్:** ఇది మరణపు పేర్లలో ఒకటి. అంటే కాలక్రమంలో సంభవించే ఉపద్రవం లేక దుర్ఘటన.

14) చూడండి, 96:6-7.

**33.** ఏమీ? వారు: "ఇతనే, దీనిని (ఈ సందేశాన్ని) కల్పించుకున్నాడు." అని అంటున్నారా? అలా కాదు, వారు అసలు విశ్వసించదలుచుకోలేదు!

اَمۡ يَقُوۡلُوۡنَ تَقَوَّلَهٗ‌ ۚ بَلْ لَّا يُؤۡمِنُوۡنَ ۚ‏ ﴿33﴾

**34.** వారు సత్యవంతులే అయితే దీని వంటి ఒక వచనాన్ని (రచించి) తెమ్మను. [15]

فَلۡيَاۡتُوۡا بِحَدِيۡثٍ مِّثۡلِهٖۤ اِنۡ كَانُوۡا صٰدِقِيۡنَ ؕ‏ ﴿34﴾

**35.** వారు ఏ (సృష్టికర్త) లేకుండానే సృష్టింపబడ్డారా? లేక వారే సృష్టికర్తలా?

اَمۡ خُلِقُوۡا مِنۡ غَيۡرِ شَىۡءٍ اَمۡ هُمُ الۡخٰلِقُوۡنَ ؕ‏ ﴿35﴾

**36.** లేక వారు ఆకాశాలను మరియు భూమిని సృష్టించారా? అలా కాదు, అసలు వారికి విశ్వాసం లేదు.

اَمۡ خَلَقُوا السَّمٰوٰتِ وَالۡاَرۡضَ‌ ۚ بَلْ لَّا يُوۡقِنُوۡنَ ؕ‏ ﴿36﴾

**37.** వారి దగ్గర నీ ప్రభువు కోశాగారాలు ఏవైనా ఉన్నాయా? లేక వారు వాటికి అధికారులా?

اَمۡ عِنۡدَهُمۡ خَزَآٮِٕنُ رَبِّكَ اَمۡ هُمُ الۡمُصَۜيۡطِرُوۡنَ ؕ‏ ﴿37﴾

**38.** వారి దగ్గర నిచ్చెన ఏదైనా ఉందా? దానిలో పైకెక్కి వారు (దైవదూతల మాటలు) వినటానికి? అలా అయితే! వారిలో ఎవడైతే విన్నాడో, అతనిని స్పష్టమైన నిదర్శనాన్ని తెమ్మను.

اَمۡ لَهُمۡ سُلَّمٌ يَّسۡتَمِعُوۡنَ فِيۡهِ‌ ۚ فَلۡيَاۡتِ مُسۡتَمِعُهُمۡ بِسُلۡطٰنٍ مُّبِيۡنٍ ؕ‏ ﴿38﴾

**39.** ఆయన (అల్లాహ్)కు కూతుళ్లూ మరియు మీకేమో కుమారులా? [16]

اَمۡ لَهُ الۡبَنٰتُ وَلَـكُمُ الۡبَنُوۡنَ ؕ‏ ﴿39﴾

**40.** (ఓ ము'హమ్మద్!) నీవు వారితో ఏమైనా ప్రతిఫలం అడుగుతున్నావా? వారు రుణభారంతో అణిగిపోవటానికి?

اَمۡ تَسۡـَٔلُهُمۡ اَجۡرًا فَهُمۡ مِّنۡ مَّغۡرَمٍ مُّثۡقَلُوۡنَ ؕ‏ ﴿40﴾

**41.** లేక వారి దగ్గర అగోచర జ్ఞానముందా? వారు దానిని వ్రాసిపెట్టారా? [17]

اَمۡ عِنۡدَهُمُ الۡغَيۡبُ فَهُمۡ يَكۡتُبُوۡنَ ؕ‏ ﴿41﴾

**42.** లేక వారేదైనా కుట్ర పన్నదలచారా? కాని ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తారో, వారే కుట్రకు గురి అవుతారు. [18]

اَمۡ يُرِيۡدُوۡنَ كَيۡدًا‌ ؕ فَالَّذِيۡنَ كَفَرُوۡا هُمُ الۡمَكِيۡدُوۡنَ ؕ‏ ﴿42﴾

---

15) చూడండి, 17:88.
16) చూడండి, 16:57-59.
17) చూడండి, 68:47.
18) చూడండి, 35:43.

**43.** లేక వారికి అల్లాహ్ కాకుండా మరొక ఆరాధ్య దేవుడు ఉన్నాడా? వారు కల్పించే భాగస్వాములకు అల్లాహ్ అతీతుడు.

اَمْ لَهُمْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ ؕ سُبْحٰنَ اللّٰهِ عَمَّا يُشْرِكُوْنَ ﴿43﴾

**44.** ఒకవేళ వారు ఆకాశపు ఒక తునకను రాలి పడటం చూసినా: "ఇవి దట్టమైన మేఘాలు!" అని, అనే వారు.

وَاِنْ يَّرَوْا كِسْفًا مِّنَ السَّمَآءِ سَاقِطًا يَّقُوْلُوْا سَحَابٌ مَّرْكُوْمٌ ﴿44﴾

**45.** కావున వారు తమ (తీర్పు) దినాన్ని దర్శించే వరకు వారిని వదిలిపెట్టు. అప్పుడు వారు భీతితో మూర్ఛపోయి పడిపోతారు.

فَذَرْهُمْ حَتّٰى يُلٰقُوْا يَوْمَهُمُ الَّذِىْ فِيْهِ يُصْعَقُوْنَ ۙ﴿45﴾

**46.** ఆ దినమున వారి కుట్ర వారికి పనికి రాకుండా పోతుంది. మరియు వారికి ఎలాంటి సహాయం చేయబడదు.

يَوْمَ لَا يُغْنِىْ عَنْهُمْ كَيْدُهُمْ شَيْـًٔا وَّلَا هُمْ يُنْصَرُوْنَ ؕ﴿46﴾

**47.** మరియు నిశ్చయంగా దుర్మార్గానికి పాల్పడిన వారికి, ఇదే గాక మరొక శిక్ష కూడా ఉంది,[19] కాని వారిలో చాలామందికి అది తెలియదు.

وَاِنَّ لِلَّذِيْنَ ظَلَمُوْا عَذَابًا دُوْنَ ذٰلِكَ وَلٰـكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿47﴾

**48.** కావున (ఓ ము'హమ్మద్!) నీవు, నీ ప్రభువు ఆజ్ఞ వచ్చేవరకు సహనం వహించు. నిశ్చయంగా, నీవు మా దృష్టిలో ఉన్నావు. మరియు నీవు నిద్ర నుండి లేచినపుడు నీ ప్రభువు పవిత్రతను కొనియాడు, ఆయన స్తోత్రం చెయ్యి.

وَاصْبِرْ لِحُكْمِ رَبِّكَ فَاِنَّكَ بِاَعْيُنِنَا وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ حِيْنَ تَقُوْمُ ۙ﴿48﴾

**49.** మరియు రాత్రివేళలో కూడా ఆయన పవిత్రతను కొనియాడు.[20] మరియు నక్షత్రాలు వెనుతిరిగే వేళ కూడా![21]

وَمِنَ الَّيْلِ فَسَبِّحْهُ وَاِدْبَارَ النُّجُوْمِ ع﴿49﴾

*****

19) ఇటువంటి ఆయత్ కై చూడండి, 32:21.

20) అంటే *తహజ్జుద్ నమా'జ్.* దైవప్రవక్త ('స'అ.స.) ఎల్లప్పుడూ *తహజ్జుద్ నమా'జ్* చేసేవారు.

21) అంటే *ఫజ్ర్ నమా'జ్* వేళ చేసే సున్నత్ లు. దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: '*ఫజ్ర్* యొక్క రెండు సున్నతులు ఈ లోకం మరియు దానిలో ఉన్న వాటన్నిటి కంటే గొప్పవి.' ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం). ***

## 53. సూరహ్ అన్-నజ్మ్

سُوْرَةُ النَّجْمِ

*అన్-నజ్మ్:* **నక్షత్రం. మొదటి** *ఆయత్‌లోనే* ఈ పదం ఉంది. ఇందులో **62** *ఆయాతులున్నాయి.* **మొదటి మక్కహ్** కాలపు *సూరహ్,* బహుశా *సూరహ్ అల్-ఇ'ఖ్లా'స్* **(112)** తరువాత అవతరింపజేయబడింది. ఇందులో అల్లాహ్ (సు.త.) ఏకత్వపు ప్రాముఖ్యత వివరించబడింది. ఇది దైవప్రవక్త ('స'అ.స.) సత్య-తిరస్కారుల ముందు చదివిన మొదటి *సూరహ్.* దీని పఠనం ముగించిన తరువాత అతను ('స'అ.స.) *సజ్దా* చేశారు. అతని ('స'అ.స.)తో బాటు అందరూ *సజ్దా* చేశారు. ఒక్క ఉమయ్య బిన్-'ఖలఫ్ తప్ప. అతడు తన చేతిలోకి మట్టి తీసుకొని దానిపై *సజ్దా* చేశాడు. అతడు సత్య-తిరస్కారిగానే మరణించాడు. ('స. బు'ఖారీ). కొందరు ఇతడు 'ఉత్బా బిన్ రబీ'అ, అంటారు. (ఇబ్నె-కసీ'ర్). ఈ సమూహపు **7 (50-56)** *సూరాహ్‌లలో* ఇది **4**వది.

'జైద్ బిన్-సా'బిత్ (ర'ది.'అ.) కథనం: 'నేను దైవప్రవక్త ('స'అ.స.) ముందు ఈ *సూరహ్* చదివాను. అతను ('స'అ.స.) అప్పుడు *సజ్దా* చేయలేదు,' ('స'హీ'హ్ బు'ఖారీ). దీని ద్వారా తెలిసేది ఏమిటంటే *సజ్దా* చేయటం అభిలషణీయం (*ముస'హ్హబ్*), *ఫ'ర్ద్* కాదు. ఒకవేళ *సజ్దా* చేయకపోయినా ఫర్వాలేదు!

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

**1.** అస్తమించే నక్షత్రం సాక్షిగా! [1]

**2.** మీ సహచరుడు (ము'హమ్మద్), మార్గభ్రష్టుడు కాలేదు మరియు తప్పు దారిలోనూ లేడు.[2]

**3.** మరియు అతను తన మనోవాంఛలను అనుసరించి కూడా మాట్లాడడు.

**4.** అది, అతనిపై అవతరింపజేయబడే దైవవాణి (*వ'హీ*) మాత్రమే.

**5.** అది అతనికి మహా బలవంతుడు (జిబ్రీల్) నేర్పాడు.

**6.** అతను శక్తి సామర్థ్యాలు గలవాడు, [3] తన వాస్తవ రూపంలో ప్రత్యక్షమయ్యాడు;

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

وَالنَّجْمِ اِذَا هَوٰى ①

مَا ضَلَّ صَاحِبُكُمْ وَمَا غَوٰى ②

وَمَا يَنْطِقُ عَنِ الْهَوٰى ③

اِنْ هُوَ اِلَّا وَحْىٌ يُّوْحٰى ④

عَلَّمَهٗ شَدِيْدُ الْقُوٰى ⑤

ذُوْ مِرَّةٍ ؕ فَاسْتَوٰى ⑥

---

1) లేక 'రాలిపోయే నక్షత్రం.' అని కొందరు వ్యాఖ్యాతల అభిప్రాయం.

2) చూడండి, 7:184. *మా 'గవా:* తప్పుదారిలోనూ లేడు, పెడదారి పట్టలేదు.

3) శారీరక శక్తి గలవాడు.

7. అతను ఎత్తయిన **దిజ్మండలంలో** (దిక్చక్రంలో) కనిపించాడు. 4

وَهُوَ بِالۡاُفُقِ الۡاَعۡلٰى ⑦

8. తరువాత సమీపించాడు, మరింత క్రిందికి దిగి వచ్చాడు.

ثُمَّ دَنَا فَتَدَلّٰى ⑧

9. అప్పుడు అతను రెండు ధనస్సుల దూరంలోనో లేక అంతకంటే తక్కువ దూరంలోనో ఉన్నాడు.

فَكَانَ قَابَ قَوۡسَيۡنِ اَوۡ اَدۡنٰى ⑨

10. అప్పుడు అతను (జిబ్రీల్), ఆయన (అల్లాహ్) దాసునిపై అవతరింపజేయవలసిన, దానిని (*వ'హీని*) అవతరింపజేశాడు.

فَاَوۡحٰۤى اِلٰى عَبۡدِهٖ مَاۤ اَوۡحٰى ⑩

11. అతను (ప్రవక్త) చూసిన దానిని, అతని హృదయం అబద్ధమని అనలేదు.

مَا كَذَبَ الۡفُؤَادُ مَا رَاٰى ⑪

12. అయితే మీరు, అతను (కళ్ళారా) చూసిన దాని గురించి (అతనితో) వాదులాడుతారా?

اَفَتُمٰرُوۡنَهٗ عَلٰى مَا يَرٰى ⑫

13. మరియు వాస్తవానికి అతను (ప్రవక్త) అతనిని (జిబ్రీల్‌ను) మరొకసారి (ప్రత్యక్షంగా) అవతరించినప్పుడు చూశాడు.

وَلَقَدۡ رَاٰهُ نَزۡلَةً اُخۡرٰى ⑬

14. (సప్తాకాశంలో) చివరి హద్దులో నున్న రేగుచెట్టు (*సిద్‌రతుల్-మున్‌తహా*) దగ్గర. 5

عِنۡدَ سِدۡرَةِ الۡمُنۡتَهٰى ⑭

15. అక్కడికి దగ్గరలోనే *జన్నతుల్ మ'అవా* ఉంది.6

عِنۡدَهَا جَنَّةُ الۡمَاۡوٰى ⑮

---

4) చూడండి, 81:23, *'స'హీ'హ్ 'హదీస్'ల* ప్రకారం దైవప్రవక్త ('స'అ.స.), రెండుసార్లు దైవదూత జిబ్రీల్ ('అ.స.)ను అతని నిజరూపంలో చూశారు. మొదటిసారి *ఫ'త్‌రతుల్ - వ'హీ* తరువాత. చూడండి, *సూరహ్ అల్-ముద్దస్సి'ర్* (74) మరియు రెండవసారి *మే'రాజ్* రాత్రిలో ఏడవ ఆకాశపు చివరి హద్దులో నున్న రేగుచెట్టు (*సిద్‌రతుల్-మున్‌తహా*) దగ్గర. ఎవరు కూడా ఆ హద్దును దాటి పోలేరు. చూడండి, ఈ *సూరహ్*, 53:13-18 *ఆయాత్‌లు.*

5) అంటే *మే'రాజ్* రాత్రిలో ఏడవ ఆకాశపు చివరి హద్దులో నున్న రేగుచెట్టు (*సిద్‌రతుల్-మున్‌తహా*) దగ్గర దైవప్రవక్త ('స'అ.స.) జిబ్రీల్ ('అ.స.)ను అతని నిజ రూపంలో **రెండవ సారి** చూశారు. ఏ దైవదూత కూడా ఆ *'సిద్‌రతుల్-మున్‌తహా*' కంటే ముందుకు పోలేడు. దైవదూత ('అలైహిమ్. స.)లకు అల్లాహ్ (సు.త.) ఆజ్ఞలు లభించేది అక్కడే.

6) **జన్నతుల్-మ'అవా** ఇది ఒకప్పటి ఆదమ్ ('అ.స.) యొక్క నివాసస్థలం. ఆత్మలన్నీ అక్కడికే పోయి చేరుతాయని కొందరంటారు. (ఫ'త్హ్ అల్-ఖదీర్).

**16.** అప్పుడు ఆ సిద్రహ్ వృక్షాన్ని కప్పేది కప్పేసినప్పుడు! [7]

اِذْ يَغْشَى السِّدْرَةَ مَا يَغْشٰى ⑯

**17.** అతని (ప్రవక్త) దృష్టి తప్పిపోనూ లేదు మరియు హద్దులు దాటి కూడా పోలేదు.

مَا زَاغَ الْبَصَرُ وَمَا طَغٰى ⑰

**18.** వాస్తవంగా, అతను (ము'హమ్మద్) తన ప్రభువు యొక్క గొప్ప సూచనలను (*ఆయాత్*లను) చూశాడు. [8]

لَقَدْ رَاٰى مِنْ اٰيٰتِ رَبِّهِ الْكُبْرٰى ⑱

**19.** మీరు, *అల్-లాత్* మరియు *అల్-'ఉ'జ్జా*ను గురించి ఆలోచించారా? [9]

اَفَرَءَيْتُمُ اللّٰتَ وَالْعُزّٰى ⑲

**20.** మరియు మూడవదీ చివరిది అయిన *మనాత్*ను (గురించి కూడా)? [10]

وَمَنٰوةَ الثَّالِثَةَ الْاُخْرٰى ⑳

**21.** మీ కొరకైతే కుమారులు మరియు ఆయన కొరకు కుమార్తెలా? [11]

اَلَكُمُ الذَّكَرُ وَلَهُ الْاُنْثٰى ㉑

**22.** ఇది అన్యాయమైన విభజన కాదా!

تِلْكَ اِذًا قِسْمَةٌ ضِيْزٰى ㉒

**23.** ఇవన్నీ మీరు మరియు మీ తండ్రి-తాతలు పెట్టిన పేర్లుమాత్రమే, అల్లాహ్ వీటిని గురించి ఎట్టి ప్రమాణం అవతరింపజేయ

اِنْ هِىَ اِلَّاۤ اَسْمَآءٌ سَمَّيْتُمُوْهَاۤ اَنْتُمْ وَاٰبَآؤُكُمْ مَّاۤ اَنْزَلَ اللّٰهُ بِهَا مِنْ

---

7) *మె'అరాజ్* రాత్రిలో దైవప్రవక్త ('స'అ.స.) అక్కడికి చేరుకున్నప్పుడు బంగారు పక్షులు దాని చుట్టూ ఎగురుతూ ఉంటాయి. దైవదూత ('అ.స.) ల నీడలు దానిపై పడుతూ ఉంటాయి. అల్లాహ్ (సు.త.) యొక్క జ్యోతి అక్కడ ఉంటుంది, (ఇబ్నె-కసీ'ర్ మరియు ఇతరులు). అక్కడ దైవప్రవక్త ('స'అ.స.)కు మూడు విషయాలు ప్రసాదించబడ్డాయి. (i) **ఐదు పూటల** *నమా'జ్‌లు*, (ii) *సూరహ్ బఖరహ్* చివరి రెండు *ఆయాతులు* మరియు (iii) *షిర్క్‌*కు దూరంగా ఉండే ముస్లింను క్షమిస్తాననే వాగ్దానం. ('స'హీ'హ్ ముస్లిం).

8) ఆ సూచనలు, జిబ్రీల్ ('అ.స.)ను నిజ రూపంలో చూసింది. *సిద్రతుల్-మున్తహా*ను చూసింది. మరియు ఇతర విషయాలను చూసింది. అవి 'హదీస్'లలో పేర్కొనబడ్డాయి. వివరాలకు చూడండి, 17:1 మరియు 7:187-188.

9) *రఅ'య్‌తుమ్:* అంటే అసలుఅర్థం: 'చూశారా?' అని. కాని ఇక్కడ దానిఅర్థం 'ఆలోచించారా?' లేక 'గమనించారా?' ఖుర్ఆన్‌లో ఈ పదం ఈ అర్థంలో చాలా సార్లు ఉపయోగించబడింది. ఇతర అర్థాలు యోచించు, అనుకొను, భావించు, తలచు, అభిప్రాయపడు, మొదలైనవి.

10) అంటే వారి శక్తి ఏమిటీ? అవి మీకేమైనా మేలుగానీ, కీడుగానీ చేయగలవా? ఏమైనా సృష్టించ గలవా? అవి తమకు తామే సహాయం చేసుకోలేవు మరి మీకెలా సహాయం చేయ గలవు. ఇక్కడ ఆ కాలపు కేవలం మూడు విగ్రహాల పేర్లే పేర్కొనబడ్డాయి.

11) ఆడ పిల్లంటే ఆ కాలపు 'అరబ్బులలో ఉన్న అసహ్యానికి చూడండి, 16:57-59, 62.

لَّبَّ سُلْطٰنٍ ؕ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ وَمَا تَهْوَى الْاَنْفُسُ ۚ وَلَقَدْ جَآءَهُمْ مِّنْ رَّبِّهِمُ الْهُدٰى ﴿٢٣﴾

లేదు. 12 వారు, కేవలం తమ ఊహాగానాలను మరియు తమ ఆత్మలు కోరే మనోవాంఛలను మాత్రమే అనుసరిస్తున్నారు.13 వాస్తవానికి వారి ప్రభువు తరఫు నుండి వారి వద్దకు మార్గదర్శకత్వం కూడా వచ్చి ఉన్నది!

اَمْ لِلْاِنْسَانِ مَا تَمَنّٰى ﴿٢٤﴾

24. ఏమిటి? మానవునికి తాను కోరిన దంతా లభిస్తుందా?

فَلِلّٰهِ الْاٰخِرَةُ وَالْاُوْلٰى ﴿٢٥﴾

25. వాస్తవానికి, అంతిమం (పరలోకం) మరియు ప్రథమం (ఇహలోకం) అన్నీ అల్లాహ్‌కే చెందినవి.**(1/4)**

وَكَمْ مِّنْ مَّلَكٍ فِى السَّمٰوٰتِ لَا تُغْنِىْ شَفَاعَتُهُمْ شَيْـًٔا اِلَّا مِنْۢ بَعْدِ اَنْ يَّاْذَنَ اللّٰهُ لِمَنْ يَّشَآءُ وَيَرْضٰى ﴿٢٦﴾

26. * మరియు ఆకాశాలలో ఎందరో దైవదూతలు ఉన్నారు. కాని వారి సిఫారసు ఏ మాత్రం పనికిరాదు; అల్లాహ్ ఎవరి పట్లనైతే ప్రసన్నుడై, తన ఇష్టంతో వారికి అనుమతిస్తేనే తప్ప! 14

اِنَّ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ لَيُسَمُّوْنَ الْمَلٰٓئِكَةَ تَسْمِيَةَ الْاُنْثٰى ﴿٢٧﴾

27. నిశ్చయంగా, ఎవరైతే పరలోక జీవితాన్ని విశ్వసించరో! వారే దైవదూతలకు స్త్రీల పేర్లతో పిలుస్తారు.

وَمَا لَهُمْ بِهٖ مِنْ عِلْمٍ ؕ اِنْ يَّتَّبِعُوْنَ اِلَّا الظَّنَّ ۚ وَاِنَّ الظَّنَّ لَا يُغْنِىْ مِنَ الْحَقِّ شَيْـًٔا ﴿٢٨﴾

28. ఈ విషయం గురించి వారికి ఎలాంటి జ్ఞానం లేదు. వారు కేవలం తమ ఊహలనే అనుసరిస్తున్నారు. కాని వాస్తవానికి ఊహ సత్యానికి ఏ మాత్రం బదులు కాజాలదు.

فَاَعْرِضْ عَنْ مَّنْ تَوَلّٰى ۙ عَنْ ذِكْرِنَا وَلَمْ يُرِدْ اِلَّا الْحَيٰوةَ الدُّنْيَا ﴿٢٩﴾

29. కావున, మా హితబోధ (ఖుర్ఆన్) నుండి ముఖం త్రిప్పుకొని ఇహలోక జీవితం తప్ప మరేమీ కోరని వ్యక్తిని నీవు పట్టించుకోకు.

---

12) చూడండి, 12:40.

13) మనోవాంఛలంటే, ఆ దేవతలు తమ కొరకు అల్లాహ్ (సు.త.) దగ్గర సిఫారసు చేస్తారని భావించటం.

14) అల్లాహ్ (సు.త.)కు అతి సమీపంగా ఉండే దైవదూత ('అ.స.)లకు కూడా కేవలం వారి కోసమే సిఫారసుచేసే హక్కు ఉంటుంది, ఎవరి కొరకైతే అల్లాహ్ (సు.త.) సిఫారసు చేయటానికి అనుమతినిస్తాడో! వివరాలకు చూడండి, 10:3 మరియు 10:18.

ذٰلِكَ مَبْلَغُهُمْ مِّنَ الْعِلْمِ ؕ اِنَّ رَبَّكَ هُوَ اَعْلَمُ بِمَنْ ضَلَّ عَنْ سَبِيْلِهٖ وَهُوَ اَعْلَمُ بِمَنِ اهْتَدٰى ﴿30﴾

**30.** ఇదే వారి జ్ఞాన పరిధి. నిశ్చయంగా, నీ ప్రభువుకు, ఆయన మార్గం నుండి ఎవడు తప్పి పోయాడో తెలుసు. మరియు ఎవడు సన్మార్గంలో ఉన్నాడో కూడా, ఆయనకు బాగా తెలుసు.

وَلِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ۙ لِيَجْزِىَ الَّذِيْنَ اَسَآءُوْا بِمَا عَمِلُوْا وَيَجْزِىَ الَّذِيْنَ اَحْسَنُوْا بِالْحُسْنٰى ﴿31﴾

**31.** మరియు ఆకాశాలలో నున్నది మరియు భూమిలో నున్నది, అంతా అల్లాహ్‌కే చెందుతుంది. దుష్టులకు వారి కర్మలకు తగిన ప్రతిఫలం ఇవ్వటానికి మరియు సత్కార్యాలు చేసిన వారికి మంచి ప్రతిఫలం ఇవ్వటానికి. [15]

اَلَّذِيْنَ يَجْتَنِبُوْنَ كَبٰٓئِرَ الْاِثْمِ وَالْفَوَاحِشَ اِلَّا اللَّمَمَ ؕ اِنَّ رَبَّكَ وَاسِعُ الْمَغْفِرَةِ ؕ هُوَ اَعْلَمُ بِكُمْ اِذْ اَنْشَاَكُمْ مِّنَ الْاَرْضِ وَاِذْ اَنْتُمْ اَجِنَّةٌ فِىْ بُطُوْنِ اُمَّهٰتِكُمْ ۚ فَلَا تُزَكُّوْۤا اَنْفُسَكُمْ ؕ هُوَ اَعْلَمُ بِمَنِ اتَّقٰى ﴿32﴾

**32.** ఎవరైతే చిన్నచిన్న తప్పులు తప్ప, పెద్ద పాపాల నుండి [16] మరియు అశ్లీలమైన పనుల నుండి దూరంగా ఉంటారో వారి కొరకు, నిశ్చయంగా, నీ ప్రభువు క్షమాపణ పరిధి చాలా విశాలమైనది. మిమ్మల్ని మట్టి నుండి సృష్టించినప్పటి నుండి మరియు మీరు మీ తల్లుల గర్భాలలో పిండాలుగా [17] ఉన్నప్పటి నుండి కూడా, ఆయనకు మీ గురించి బాగా తెలుసు. కావున మీరు మీ పవిత్రతను గురించి (గొప్పలు) చెప్పుకోకండి. [18] ఎవడు భయ-భక్తులు కలవాడో ఆయనకు బాగా తెలుసు.

---

15) సత్కార్యాలకు ఎన్నోరెట్లు ప్రతిఫల మివ్వబడుతుంది. కాని పాపాలకు మాత్రం సమాన శిక్షయే విధించబడుతుంది. చూడండి, 6:12, 6:160.

16) పెద్ద పాపాల వివరణ విషయంలో విద్వాంసులమధ్య భేదాభిప్రాయాలున్నాయి. చాలా మంది విద్వాంసుల దృష్టిలో నరక శిక్ష సూచించబడినవి పెద్ద పాపాలు లేక ఖుర్ఆన్ మరియు '*హదీస్*' లలో గట్టిగా వారించబడినవి కూడా! అలాగే చిన్న పాపాలు మళ్ళీ మళ్ళీ చేయటం కూడా పెద్ద పాపమే. *ఫవా'హిషున్, ఫా'హిషతున్* యొక్క బహువచనం. అంటే సిగ్గుమాలిన పనులు ఉదా: '*జినా* మరియు *లువా'తత్*. ఎవరైతే పెద్ద పాపాల నుండి మరియు అసహ్యకరమైన పనుల నుండి దూరంగా ఉంటారో వారికి క్షమాభిక్ష దొరకవచ్చు అని ఈ *ఆయత్‌లో* చెప్పబడింది.

17) *అజిన్నతున్, జనీనున్* యొక్క బహువచనం అంటే తల్లి గర్భంలో ఉండే పిండం. అది ఇతరులకు కనిపించదు కనుక దాన్ని ఆ విధంగా అంటారు.

18) చూడండి, 4:49.

| | |
|---|---|
| **33.** నీవు (ఇస్లాం నుండి) మరలిపోయే వాడిని చూశావా? | اَفَرَءَيْتَ الَّذِىْ تَوَلّٰىۙ ﴿33﴾ |
| **34.** మరియు (అల్లాహ్ మార్గంలో) కొంత మాత్రమే ఇచ్చి, చేయి ఆపుకునే వాడిని? | وَاَعْطٰى قَلِيْلًا وَّاَكْدٰى ﴿34﴾ |
| **35.** అతని వద్ద అగోచర జ్ఞానముందా? అతడు (స్పష్టంగా) చూడటానికి? | اَعِنْدَهٗ عِلْمُ الْغَيْبِ فَهُوَ يَرٰى ﴿35﴾ |
| **36.** లేక, మూసా గ్రంథంలో ఉన్న విషయాలు అతనికి తెలుపబడలేదా? | اَمْ لَمْ يُنَبَّاْ بِمَا فِىْ صُحُفِ مُوْسٰىۙ ﴿36﴾ |
| **37.** మరియు తన బాధ్యతను నెరవేర్చిన ఇబ్రాహీమ్ విషయము; [19] | وَاِبْرٰهِيْمَ الَّذِىْ وَفّٰٓىۙ ﴿37﴾ |
| **38.** మరియు (పాపాల) భారం మోసేవాడు ఎవడూ ఇతరుల (పాపాల) భారం మోయడని; [20] | اَلَّا تَزِرُ وَازِرَةٌ وِّزْرَ اُخْرٰىۙ ﴿38﴾ |
| **39.** మరియు మానవునికి తాను చేసిన దాని ఫలితం తప్ప మరొకటి లభించదని; [21] | وَاَنْ لَّيْسَ لِلْاِنْسَانِ اِلَّا مَا سَعٰىۙ ﴿39﴾ |
| **40.** మరియు నిశ్చయంగా, అతనికి తన కృషి ఫలితమే చూపబడుతుందని; | وَاَنَّ سَعْيَهٗ سَوْفَ يُرٰى ﴿40﴾ |

---

19) చూడండి, 2:124.

20) ఈ *ఆయత్* ఖుర్ఆన్‌లో **5** సార్లు వచ్చింది. 6:164, 17:15, 35:18, 39:7 మరియు ఇక్కడ. ఈ సూరహ్‌లో ఖుర్ఆన్ అవతరణలో మొట్టమొదటి సారి వచ్చింది. ఇది క్రైస్తవుల 'మూల పాపం' అనే సిద్ధాంతాన్ని ఖండిస్తోంది. రెండవది: 'ఒకని పాప భారాన్ని ఒక ప్రవక్త ('అ.స.) లేక సన్యాసి భరిస్తాడు.' అనే సిద్ధాంతాన్ని కూడా ఖండిస్తోంది, ఉదా: క్రైస్తవుల: 'దైవప్రవక్త 'ఈసా ('అ.స.) మానవ జాతి పాపాలను భరిస్తాడు.' అనే సిద్ధాంతం.

21) దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: 'కర్మల ఫలితాలు, వాటి కర్తల ఉద్దేశాలను బట్టి నిర్ణయించబడతాయి. ప్రతివాడు తాను బుద్ధిపూర్వకంగా చేసినదాని ఫలితమే పొందుతాడు.' (బు'ఖారీ, ముస్లిం, తిర్మిజీ', అబూ-దావూద్, నసాయి', ఇబ్నె-మాజా, ఇబ్నె-'హంబల్ మరియు ఇతరులు). *అ'అమాల్* అంటే కర్మలు, మంచివీ గానీ, చెడ్డవీ గానీ. చేయడమే గాక పలకడం కూడా లెక్కించబడతాయి. ఒకపని, చేయటమే గాక, బుద్ధిపూర్వకంగా ఒకపని చేయకుండా ఉండటం కూడా కర్మగానే లెక్కించబడుతుంది. అది మంచిపని గానీ లేక చెడ్డపని గానీ. అదే విధంగా నమ్మకాలను, విశ్వాసాలను ప్రకటించటం కూడా, అవి మూఢ నమ్మకాలు గానీ లేదా సత్య విశ్వాసాలు గానీ లెక్కించబడతాయి. అంటే మానవుడు చేసే ప్రతి పని, పలికే ప్రతి మాట లెక్కించబడుతుందన్న మాట.

ثُمَّ يُجْزٰىهُ الْجَزَآءَ الْاَوْفٰى ﴿41﴾

**41.** అప్పుడు అతనికి తన కృషికి పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుందని;

وَاَنَّ اِلٰى رَبِّكَ الْمُنْتَهٰى ﴿42﴾

**42.** మరియు నిశ్చయంగా, నీ ప్రభువు వద్దనే (ప్రతిదాని) ముగింపు ఉన్నదని;

وَاَنَّهٗ هُوَ اَضْحَكَ وَاَبْكٰى ﴿43﴾

**43.** మరియు నిశ్చయంగా, ఆయనే నిన్ను నవ్విస్తున్నాడు మరియు ఏడ్పిస్తున్నాడని;

وَاَنَّهٗ هُوَ اَمَاتَ وَاَحْيَا ﴿44﴾

**44.** మరియు నిశ్చయంగా, ఆయనే మరణింపజేసేవాడు మరియు జీవితాన్ని ప్రసాదించేవాడని;

وَاَنَّهٗ خَلَقَ الزَّوْجَيْنِ الذَّكَرَ وَالْاُنْثٰى ﴿45﴾

**45.** మరియు నిశ్చయంగా, ఆయనే మగ-ఆడ జంటలను సృష్టించినవాడని –

مِنْ نُّطْفَةٍ اِذَا تُمْنٰى ﴿46﴾

**46.** విసర్జించబడిన వీర్య బిందువు నుండి.

وَاَنَّ عَلَيْهِ النَّشْاَةَ الْاُخْرٰى ﴿47﴾

**47.** మరియు నిశ్చయంగా, దానికి మరొక జీవితాన్ని (పునరుత్థానం) ప్రసాదించడం ఆయన (అల్లాహ్)కే చెందినదని;

وَاَنَّهٗ هُوَ اَغْنٰى وَاَقْنٰى ﴿48﴾

**48.** మరియు నిశ్చయంగా, ఆయనే సంపన్నునిగా చేసేవాడు మరియు తృప్తి నిచ్చువాడని;

وَاَنَّهٗ هُوَ رَبُّ الشِّعْرٰى ﴿49﴾

**49.** మరియు నిశ్చయంగా ఆయనే అగ్ని[22] (షి'అరా) నక్షత్రానికి ప్రభువు అని;

وَاَنَّهٗٓ اَهْلَكَ عَادَا ۨالْاُوْلٰى ﴿50﴾

**50.** మరియు నిశ్చయంగా, ఆయనే తొలి 'ఆద్ జాతిని నాశనం చేసిన వాడని; [23]

وَثَمُوْدَا۟ فَمَآ اَبْقٰى ﴿51﴾

**51.** మరియు స'మూద్ జాతిని; ఒక్కడూ కూడా లేకుండా రూపుమాపాడని. [24]

وَقَوْمَ نُوْحٍ مِّنْ قَبْلُ ۭ اِنَّهُمْ كَانُوْا هُمْ اَظْلَمَ وَاَطْغٰى ﴿52﴾

**52.** మరియు అంతకు ముందు నూ'హ్ జాతి వారిని కూడా (నాశనం చేశాడు). నిశ్చయంగా, వారు పరమ దుర్మార్గులు, తలబిరుసులు.

---

22) *అష్-షి'అరా:* అగ్ని నక్షత్రం. ఇది ఆకాశంలో దేదీప్యమానంగా వెలుగుతూ ఉంటుంది. ముష్రిక్ 'అరబ్బులు దీన్ని పూజించేవారు.

23) 'ఆద్ జాతి గాథకై చూ. 7:65-69 వీరు నూ'హ్ జాతి తరువాత నాశనం చేయబడ్డారు.

24) స'మూద్ జాతివారి గాథకై చూడండి, 7:73, మరియు 26:141158.

| | |
|---|---|
| **53.** మరియు ఆయనే తలక్రిందులైన నగరాలను నాశనం చేశాడు. [25] | وَالْمُؤْتَفِكَةَ اَهْوٰى ﴿٥٣﴾ |
| **54.** తరువాత వాటిని క్రమ్ముకొనవలసింది (రాళ్ళ వర్షం) క్రమ్ముకున్నది. | فَغَشّٰىهَا مَا غَشّٰى ﴿٥٤﴾ |
| **55.** అయితే (ఓ మానవుడా!) నీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను గురించి నీవు అనుమానంలో పడి ఉంటావు? [26] | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكَ تَتَمَارٰى ﴿٥٥﴾ |
| **56.** ఇది వరకు వచ్చిన హెచ్చరికచేసే వారివలే ఇతను (ము'హమ్మద్) కూడా హెచ్చరిక చేసేవాడు మాత్రమే! | هٰذَا نَذِيْرٌ مِّنَ النُّذُرِ الْاُوْلٰى ﴿٥٦﴾ |
| **57.** రానున్న ఘడియ (పునరుత్థాన దినం) సమీపంలోనే వుంది. | اَزِفَتِ الْاٰزِفَةُ ﴿٥٧﴾ |
| **58.** అల్లాహ్ తప్ప మరెవ్వరూ దానిని తొలగించ లేరు (వెనుకా ముందు చేయలేరు).[27] | لَيْسَ لَهَا مِنْ دُوْنِ اللّٰهِ كَاشِفَةٌ ﴿٥٨﴾ |
| **59.** ఏమీ? మీరు ఈ సందేశాన్ని చూసి ఆశ్చర్య పడుతున్నారా? | اَفَمِنْ هٰذَا الْحَدِيْثِ تَعْجَبُوْنَ ﴿٥٩﴾ |
| **60.** మరియు మీరు నవ్వుతున్నారా? మరియు మీకు ఏడ్పు రావటం లేదా? | وَتَضْحَكُوْنَ وَلَا تَبْكُوْنَ ﴿٦٠﴾ |
| **61.** మరియు మీరు నిర్లక్ష్యంలో మునిగి ఉన్నారు. [28] | وَاَنْتُمْ سٰمِدُوْنَ ﴿٦١﴾ |
| **62.** కావున! అల్లాహ్‌కు సాష్టాంగం (<u>సజ్దా</u>) చేయండి. మరియు (ఆయనను మాత్రమే) ఆరాధించండి! [29] (సజ్దా-13) | فَاسْجُدُوْا لِلّٰهِ وَاعْبُدُوْا ۩ ﴿٦٢﴾ |

*****

25) లూ'త్ ప్రజల నాశనానికై చూడండి, 11:77-83.
26) చూడండి, 55:13.
27) పైది నోబుల్ ఖుర్ఆన్ తాత్పర్యము. దీని తాత్పర్యము ఈ విధంగా కూడా ఇవ్వబడింది: అల్లాహ్ తప్ప మరెవ్వరూ దానిని (ఆ నిర్ణీత సమయాన్ని) సూచించ లేరు. (జూనాగఢీ).
28) లేక: 'ఆటపాటల్లో మునిగి ఉన్నారా?'
29) ఈ ఆజ్ఞను పాటిస్తూ దైవప్రవక్త ('స'అ.స.) సజ్దా చేశారు. అతనితో బాటు *'స'హాబా* (ర'ది. 'అన్హుమ్)లు మరియు అక్కడున్న *ముష్రికీన్*లు కూడా సజ్దా చేశారు. ***

## 54. సూరహ్ అల్-ఖమర్

سُورَةُ القَمَر

*అల్-ఖమరు:* **చంద్రుడు,** The Moon. **మొదటి** *ఆయత్‌లో* ఈ పేరు ఉంది. ఇందులో 55 *ఆయాతులు* ఉన్నాయి. ఇది **మక్కహ్** మొదటి కాలంలో అవతరింప జేయబడింది. దైవప్రవక్త ('స'అ.స.) **పండుగ** *('ఈద్)ల నమా'జ్‌లలో* చదివే *సూరాహ్‌లలో సూరహ్ ఖాఫ్* (50) మరియు ఇది పేర్కొనదగినవి. ఈ సమూహపు 7(**50-56**) సూరాహ్‌లలో ఇది 5వది.

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

**1.** ఆ (ప్రళయ) ఘడియ దగ్గరకు వచ్చింది మరియు **చంద్రుడు** పూర్తిగా చీలిపోయాడు.[1]

اِقْتَرَبَتِ السَّاعَةُ وَانْشَقَّ الْقَمَرُ ①

**2.** అయినా (సత్యతిరస్కారులు) అద్భుత సూచనను చూసినా తమ ముఖాలను త్రిప్పు కుంటున్నారు. మరియు: "ఇది ఎప్పటి నుంచో జరుగుతూ వస్తున్న మంత్రజాలమే." అని అంటున్నారు.

وَاِنْ يَّرَوْا اٰيَةً يُّعْرِضُوْا وَيَقُوْلُوْا سِحْرٌ مُّسْتَمِرٌّ ②

**3.** మరియు వారు దీనిని (ఈ ఖుర్ఆన్‌ను) అసత్యమని తిరస్కరించారు. మరియు తమ మనోవాంఛలను అనుసరించారు. మరియు ప్రతి వ్యవహారం ఒక పర్యవసానానికి చేరవలసి ఉంటుంది.[2]

وَكَذَّبُوْا وَاتَّبَعُوْٓا اَهْوَآءَهُمْ وَكُلُّ اَمْرٍ مُّسْتَقِرٌّ ③

**4.** మరియు వాస్తవానికి, వారి వద్దకు సమాచారాలు వచ్చాయి. అందు వారికి మందలింపులు ఉండేవి.

وَلَقَدْ جَآءَهُمْ مِّنَ الْاَنْۢبَآءِ مَا فِيْهِ مُزْدَجَرٌ ④

**5.** సంపూర్ణ వివేకమూ ఉంది. కాని ఆ హెచ్చరికలు వారికి ప్రయోజనకరం కాలేదు.

حِكْمَةٌۢ بَالِغَةٌ فَمَا تُغْنِ النُّذُرُ ⑤

**6.** కావున (ఓ ము'హమ్మద్!) నీవు వారి నుండి మరలిపో! పిలిచేవాడు భయంకరమైన ఒక విషయం వైపునకు పిలిచే రోజున;

فَتَوَلَّ عَنْهُمْ ۘ يَوْمَ يَدْعُ الدَّاعِ اِلٰى شَيْءٍ نُّكُرٍ ⑥

---

1) ఈ అద్భుత నిదర్శనం మక్కహ్ వాసుల కోరికపై దైవప్రవక్త ('స'అ.స.) చూపించారు. ('స.ముస్లిం).

2) ప్రతి కార్యానికి పర్యవసానం ఉంది. అంటే మంచికి మంచి ప్రతిఫలం మరియు చెడుకు శిక్ష. ఈ ప్రతిఫలం ఈ లోకంలోనే లభించవచ్చు లేనిచో పరలోకంలో తప్పకుండా లభిస్తుంది.

خُشَّعًا اَبْصَارُهُمْ يَخْرُجُوْنَ مِنَ الْاَجْدَاثِ كَاَنَّهُمْ جَرَادٌ مُّنْتَشِرٌ ⑦

**7.** వారి చూపులు క్రిందికి వాలి ఉంటాయి, వారు చెల్లాచెదురైన మిడుతల వలే, తమ గోరీల నుండి లేచి బయటికి వస్తారు –

مُّهْطِعِيْنَ اِلَى الدَّاعِ ؕ يَقُوْلُ الْكٰفِرُوْنَ هٰذَا يَوْمٌ عَسِرٌ ⑧

**8.** వేగంగా – పిలిచే వాని వైపునకు. సత్య-తిరస్కారులు: "ఇది చాలా కఠినమైన రోజు." అని అంటారు. (**3/8**)

كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ فَكَذَّبُوْا عَبْدَنَا وَقَالُوْا مَجْنُوْنٌ وَّازْدُجِرَ ⑨

**9.** * వారికి పూర్వం నూ'హ్ [3] జాతివారు (తమ ప్రవక్తను) అసత్యవాదుడని తిరస్కరించి ఉన్నారు అప్పుడు వారు మా దాసుణ్ణి: "అసత్యవాది!" అని అన్నారు. మరియు: "ఇతడు పిచ్చివాడు." అని అన్నారు. మరియు అతను కసిరికొట్టబడ్డాడు.

فَدَعَا رَبَّهٗۤ اَنِّيْ مَغْلُوْبٌ فَانْتَصِرْ ⑩

**10.** అప్పుడతను తన ప్రభువును ఇలా ప్రార్థించాడు: "నిశ్చయంగా నేను ఓడిపోయాను (అశక్తుడనయ్యాను) కావున నాకు సహాయం చేయి!"

فَفَتَحْنَاۤ اَبْوَابَ السَّمَآءِ بِمَآءٍ مُّنْهَمِرٍ ⑪

**11.** అప్పుడు మేము ఆకాశపు ద్వారాలు తెరిచి కుంభ వర్షాన్ని కురిపించాము.

وَّفَجَّرْنَا الْاَرْضَ عُيُوْنًا فَالْتَقَى الْمَآءُ عَلٰۤى اَمْرٍ قَدْ قُدِرَ ⑫

**12.** మరియు భూమి నుండి ఊటలను పొంగింపజేశాము. అప్పుడు నిర్ణీత కార్యానికి గాను నీళ్ళన్నీ కలిసి పోయాయి.

وَحَمَلْنٰهُ عَلٰى ذَاتِ اَلْوَاحٍ وَّدُسُرٍ ⑬

**13.** మరియు మేము అతనిని (నూ'హ్‌ను) పలకలు మరియు మేకులు గల దాని (ఓడ)పై ఎక్కించాము.

تَجْرِيْ بِاَعْيُنِنَا جَزَآءً لِّمَنْ كَانَ كُفِرَ ⑭

**14.** అది మా కన్నుల ముందు తేలి యాడుతూ పోయింది. (తన జాతివారి చేత) తిరస్కరించబడిన వానికి ప్రతిఫలంగా!

وَلَقَدْ تَّرَكْنٰهَاۤ اٰيَةً فَهَلْ مِنْ مُّدَّكِرٍ ⑮

**15.** మరియు వాస్తవానికి మేము దానిని (ఆ ఓడను) ఒక సూచనగా చేసి వదలిపెట్టాము. అయితే, హితబోధ స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా? [4]

---

3) నూ'హ్ గాథ కోసం చూడండి, 11:25-48 మరియు 26:116.

4) *ముద్దకిర్:* ఈ పదం అసలు రూపం, *ముజ్‌తకిర్,* అంటే హితబోధ స్వీకరించేవాడని అర్థం, (ఫ'త్హ్ అల్-ఖదీర్). చూడండి, 36:41-42.

فَكَيْفَ كَانَ عَذَابِيْ وَنُذُرِ ⑯

**16.** చూశారా! నా శిక్ష మరియు నా హెచ్చరికలు ఎలా ఉండెనో?

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ⑰

**17.** మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించటం కోసం సులభం చేశాము. అయితే హితబోధను స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?

كَذَّبَتْ عَادٌ فَكَيْفَ كَانَ عَذَابِيْ وَنُذُرِ ⑱

**18.** ఆద్ జాతి సత్యాన్ని తిరస్కరించింది. చూశారా! నా శిక్ష మరియు నా హెచ్చరికలు ఎలా ఉండేనో?

اِنَّآ اَرْسَلْنَا عَلَيْهِمْ رِيْحًا صَرْصَرًا فِيْ يَوْمِ نَحْسٍ مُّسْتَمِرٍّ ⑲

**19.** నిశ్చయంగా, మేము పూర్తిగా దురదృష్టమైన (అరిష్టదాయకమైన) ఒక రోజున, తీవ్రమైన ఎడతెగని తుఫాను గాలిని పంపాము. [5]

تَنْزِعُ النَّاسَ ۙ كَاَنَّهُمْ اَعْجَازُ نَخْلٍ مُّنْقَعِرٍ ⑳

**20.** అది ప్రజలను, కూకటి వేళ్ళతో పెకలించబడిన ఖర్జూరపు బోదెలవలె లేపి పడవేసింది. [6]

فَكَيْفَ كَانَ عَذَابِيْ وَنُذُرِ ㉑

**21.** చూశారా! నా శిక్ష మరియు నా హెచ్చరికలు ఎలా ఉండెనో?

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ۧ ㉒

**22.** మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్‌ను హితబోధ గ్రహించటం కోసం సులభం చేశాము. అయితే హితబోధను స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా?

كَذَّبَتْ ثَمُوْدُ بِالنُّذُرِ ㉓

**23.** స'మూద్ జాతి హెచ్చరికలను అసత్యాలని తిరస్కరించింది.

فَقَالُوْٓا اَبَشَرًا مِّنَّا وَاحِدًا نَّتَّبِعُهٗٓ ۙ اِنَّآ اِذًا لَّفِيْ ضَلٰلٍ وَّسُعُرٍ ㉔

**24.** అప్పుడు వారు ఇలా అన్నారు: "ఏమీ? మాలోని ఒక వ్యక్తిని, ఒంటరివాడిని, మేము అనుసరించాలా? అలా అయితే నిశ్చయంగా మేము మార్గభ్రష్టులం మరియు పిచ్చివారం అయినట్లే కదా?"

---

5) ఆ 'తుఫాను గాలి ఏడు రాత్రులు మరియు ఎనిమిది పగళ్ళు ఎడతెగకుండా వీచింది. ఆ విధంగా ఆ దినాలు, ఆ సత్య-తిరస్కారులకు అశుభకరంగా పరిణమించాయి. అంతేగాని విశ్వాసులకు ఏ దినమూ అశుభం కాదు. ఏ దినాన్ని గూడా ఈ ప్రత్యేక దినం అశుభమైనదని అనటం తప్పు. వారంలోని ఏడు దినాలూ మంచివే.

6) చూడండి, 69:6-8.

25. "ఏమీ? మా అందరిలో కేవలం ఇతని మీదనే (దివ్య) సందేశం పంపబడిందా? అలా కాదు! అసలు ఇతను అసత్యవాది, డంబాలు పలికేవాడు!"

ءَاُلْقِيَ الذِّكْرُ عَلَيْهِ مِنْۢ بَيْنِنَا بَلْ هُوَ كَذَّابٌ اَشِرٌ ﴿٢٥﴾

26. అసత్యవాది, డంబాలు పలికేవాడు! ఎవడో రేపే (త్వరలోనే) వారికి తెలిసి పోతుంది!

سَيَعْلَمُوْنَ غَدًا مَّنِ الْكَذَّابُ الْاَشِرُ ﴿٢٦﴾

27. నిశ్చయంగా, మేము ఆడ ఒంటెను, వారిని పరీక్షించటం కోసం పంపుతున్నాము, కావున (ఓ 'సాలి'హ్!) వారి విషయంలో వేచి ఉండు మరియు సహనం వహించు!

اِنَّا مُرْسِلُوا النَّاقَةِ فِتْنَةً لَّهُمْ فَارْتَقِبْهُمْ وَاصْطَبِرْ ﴿٢٧﴾

28. మరియు వారి మధ్య నీరు (న్యాయంగా) పంచబడాలని వారికి బోధించు. ప్రతి ఒక్కరూ తమవంతు వచ్చే రోజునే త్రాగాలని నియమించబడింది.[7]

وَنَبِّئْهُمْ اَنَّ الْمَآءَ قِسْمَةٌۢ بَيْنَهُمْ ۚ كُلُّ شِرْبٍ مُّحْتَضَرٌ ﴿٢٨﴾

29. ఆ పిదప వారు తమ సహచరుణ్ణి పిలిచారు. వాడు దాన్ని పట్టుకొని దాని వెనుక కాలి మోకాలి నరాలు కోసి చంపాడు.[8]

فَنَادَوْا صَاحِبَهُمْ فَتَعَاطٰى فَعَقَرَ ﴿٢٩﴾

30. చూశారా! నా శిక్ష మరియు నా హెచ్చరికలు ఎలా ఉండెనో?

فَكَيْفَ كَانَ عَذَابِيْ وَنُذُرِ ﴿٣٠﴾

31. నిశ్చయంగా, మేము వారి మీదకు ఒక భయంకరమైన శబ్దాన్ని ('సయ్'హను) పంపాము, దాంతో వారు త్రొక్కబడిన పశువుల దొడ్డి కంచెవలే నుగ్గు-నుగ్గు అయి పోయారు.

اِنَّآ اَرْسَلْنَا عَلَيْهِمْ صَيْحَةً وَّاحِدَةً فَكَانُوْا كَهَشِيْمِ الْمُحْتَظِرِ ﴿٣١﴾

32. మరియు వాస్తవానికి, మేము ఈ ఖుర్ఆన్ ను హితబోధ గ్రహించటం కోసం సులభం చేశాము, అయితే హితబోధ స్వీకరించే వాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ﴿٣٢﴾

33. లూ'త్ జాతి కూడా హెచ్చరికలను అసత్యాలని తిరస్కరించింది.

كَذَّبَتْ قَوْمُ لُوْطٍۭ بِالنُّذُرِ ﴿٣٣﴾

---

7) చూడండి, 26:155. ఒక రోజు ఒంటెను నీరు త్రాగనివ్వాలి, రెండవ రోజు ప్రజలు త్రాగాలి.
8) చూడండి, 7:77.

| | |
|---|---|
| **34.** నిశ్చయంగా, మేము, లూ'త్ ఇంటి వారు తప్ప! ఇతరుల మీదికి రాళ్ళు విసిరే 'తుఫాన్ గాలిని పంపాము. (లూ'త్ ఇంటి) వారిని మేము వేకువజామున రక్షించాము; [9] | إِنَّآ أَرۡسَلۡنَا عَلَيۡهِمۡ حَاصِبًا إِلَّآ ءَالَ لُوطٖۖ نَّجَّيۡنَٰهُم بِسَحَرٖ ٣٤ |
| **35.** మా తరఫు నుండి అనుగ్రహంగా. ఈ విధంగా మేము కృతజ్ఞులకు ప్రతిఫలం ఇస్తాము. | نِّعۡمَةٗ مِّنۡ عِندِنَاۚ كَذَٰلِكَ نَجۡزِي مَن شَكَرَ ٣٥ |
| **36.** మరియు వాస్తవానికి (లూ'త్ తన జాతి) వారిని మా రాబోయే శిక్షను గురించి హెచ్చరించాడు. కాని వారు మా హెచ్చరికలను సందేహించి (మొండి) వాదనలకు దిగారు! | وَلَقَدۡ أَنذَرَهُم بَطۡشَتَنَا فَتَمَارَوۡاْ بِٱلنُّذُرِ ٣٦ |
| **37.** మరియు వాస్తవానికి వారు అతని అతిథులను[10] అతని నుండి బలవంతంగా లాక్కోవాలని అనుకున్నారు. కావున మేము వారి కళ్ళు పోగొట్టాము. (వారితో ఇలా అన్నాము): "ఇప్పుడు నా శిక్షను మరియు నా హెచ్చరికను చవిచూడండి." | وَلَقَدۡ رَٰوَدُوهُ عَن ضَيۡفِهِۦ فَطَمَسۡنَآ أَعۡيُنَهُمۡ فَذُوقُواْ عَذَابِي وَنُذُرِ ٣٧ |
| **38.** మరియు వాస్తవానికి, ఉదయపు వేళ శాశ్వతమైన శిక్ష వారిమీద పడింది: | وَلَقَدۡ صَبَّحَهُم بُكۡرَةً عَذَابٞ مُّسۡتَقِرّٞ ٣٨ |
| **39.** "ఇప్పుడు మీరు నా శిక్షను మరియు నా హెచ్చరికలను చవిచూడండి." | فَذُوقُواْ عَذَابِي وَنُذُرِ ٣٩ |
| **40.** మరియు వాస్తవానికి మేము ఈ ఖుర్ఆన్ ను హితబోధ గ్రహించటం కోసం సులభం చేశాము. అయితే, హితబోధను స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా? | وَلَقَدۡ يَسَّرۡنَا ٱلۡقُرۡءَانَ لِلذِّكۡرِ فَهَلۡ مِن مُّدَّكِرٖ ٤٠ |
| **41.** మరియు వాస్తవానికి ఫిర్'ఔన్ జాతి వారికి కూడా హెచ్చరికలు వచ్చాయి. | وَلَقَدۡ جَآءَ ءَالَ فِرۡعَوۡنَ ٱلنُّذُرُ ٤١ |
| **42.** వారు మా సూచనలను అన్నిటిని అబద్ధాలని తిరస్కరించారు, కావున మేము | كَذَّبُواْ بِـَٔايَٰتِنَا كُلِّهَا فَأَخَذۡنَٰهُمۡ أَخۡذَ عَزِيزٖ مُّقۡتَدِرٍ ٤٢ |

---

9) *ఆల-లూ'తున్:* అంటే అతనితో సహా అతని **ఇద్దరు** కూతుళ్ళు మరియు కొందరు అతని అనుచరులు. అతని భార్య సత్య-తిరస్కారులలో చేరిపోయింది. ఈ గాథ వివరాల కోసం చూడండి, 11:69-83.

10) వారు జిబ్రీల్, మీకాల్ మరియు ఇస్రాఫీల్ ('అలైహిమ్.స.)లు. చూడండి, 11:77-79.

వారిని పట్టుకున్నాము, సర్వ శక్తిమంతుడు సర్వ సమర్థుడు పట్టుకునే విధంగా!

أَكُفَّارُكُمْ خَيْرٌ مِّنْ أُولَٰٓئِكُمْ أَمْ لَكُم بَرَآءَةٌ فِى الزُّبُرِ ﴿٤٣﴾

**43.** (ఓ *ఖురైషులారా!*) ఏమీ? మీలోని సత్య-తిరస్కారులు మీకు పూర్వం గతించిన వారికంటే శ్రేష్ఠులా? లేక దివ్యగ్రంథాలలో మీ కొరకు (మా శిక్ష నుండి) ఏదైనా మినహాయింపు వ్రాయబడి ఉందా?

أَمْ يَقُولُونَ نَحْنُ جَمِيعٌ مُّنتَصِرٌ ﴿٤٤﴾

**44.** లేక: "మేము గెలుపొందే వర్గం వాళ్ళము," అని వారు ధీమాను వ్యక్తపరుస్తున్నారా?

سَيُهْزَمُ الْجَمْعُ وَيُوَلُّونَ الدُّبُرَ ﴿٤٥﴾

**45.** కాని త్వరలోనే ఈ వర్గం పరాజయం పొందగలదు. మరియు వారు వెన్నుచూపి పారిపోతారు. [11]

بَلِ السَّاعَةُ مَوْعِدُهُمْ وَالسَّاعَةُ أَدْهَىٰ وَأَمَرُّ ﴿٤٦﴾

**46.** అంతేకాదు! అంతిమ ఘడియయే, వారి వాగ్దాన సమయం మరియు ఆ ఘడియ ఎంతో దారుణమైనది మరియు ఎంతో తీవ్రమైనదీను (చేదైనదీను).

إِنَّ الْمُجْرِمِينَ فِى ضَلَٰلٍ وَسُعُرٍ ﴿٤٧﴾

**47.** నిశ్చయంగా పాపాత్ములు మార్గ-భ్రష్టత్వంలో ఉన్నారు మరియు వారు (పరలోకంలో) నరకాగ్నిలో కాలుతారు.

يَوْمَ يُسْحَبُونَ فِى النَّارِ عَلَىٰ وُجُوهِهِمْ ذُوقُوا مَسَّ سَقَرَ ﴿٤٨﴾

**48.** ఆ రోజు వారు తమ ముఖాల మీద నరకాగ్నిలోకి ఈడ్చబడతారు; (వారితో): "నరకాగ్ని స్పర్శను చవిచూడండి!" అని అనబడుతుంది. [12]

إِنَّا كُلَّ شَىْءٍ خَلَقْنَٰهُ بِقَدَرٍ ﴿٤٩﴾

**49.** నిశ్చయంగా, మేము **ప్రతి దానిని ఒక విధివ్రాత (ఖద్ర్)తో** సృష్టించాము. [13]

---

11) దైవప్రవక్త ('స'అ.స.) ఈ *ఆయత్*ను బద్ర్ యుద్ధ ఆరంభంలో చదివారు.

12) చూడండి, 33:66 మరియు 25:34.

13) *అహ్లెసున్నత్ వల్-జమా'అత్* విద్వాంసులు ఈ *ఆయత్* మరియు ఇటువంటి *ఆయాత్*ల ఆధారంగా అంటారు. అల్లాహ్(సు.త.)కు మానవులను సృష్టించక ముందే వారికి సంబంధించిన అన్ని విషయాల జ్ఞానముంది, కావున ఆయన అందరి *ఖద్ర్*, Destiny, విధి, విధివ్రాత, నియమం, లేక అదృష్టం ముందే వ్రాసిపెట్టాడు. (ఇబ్నె-కసీ'ర్).

**50.** మరియు మా ఆజ్ఞ కేవలం ఒక్కటే చాలు, కనురెప్పపాటుది. (అది అయిపోతుంది) [14]

وَمَآ اَمۡرُنَآ اِلَّا وَاحِدَةٌ كَلَمۡحٍۢ بِالۡبَصَرِ ۝٥٠

**51.** మరియు నిశ్చయంగా, మేము మీలాంటి వారినెందరినో నాశనం చేసి ఉన్నాము. అయితే, హితబోధ గ్రహించేవాడు ఎవడైనా ఉన్నాడా?

وَلَقَدۡ اَهۡلَكۡنَآ اَشۡيَاعَكُمۡ فَهَلۡ مِنۡ مُّدَّكِرٍ ۝٥١

**52.** మరియు వారు చేసిన ప్రతి విషయం వారి కర్మ గ్రంథాలలో (చిట్టాలలో) వ్రాయబడి ఉంది. [15]

وَكُلُّ شَىۡءٍ فَعَلُوۡهُ فِى الزُّبُرِ ۝٥٢

**53.** మరియు ప్రతి చిన్న మరియు ప్రతి పెద్ద విషయం అన్నీ వ్రాయబడి ఉన్నాయి. [16]

وَكُلُّ صَغِيۡرٍ وَّكَبِيۡرٍ مُّسۡتَطَرٌ ۝٥٣

**54.** నిశ్చయంగా, దైవభీతి గలవారు స్వర్గవనాల, సెలయేరుల మధ్య ఉంటారు.

اِنَّ الۡمُتَّقِيۡنَ فِىۡ جَنّٰتٍ وَّنَهَرٍۙ ۝٥٤

**55.** సత్య పీఠం మీద (స్వర్గంలో), [17] విశ్వ సామ్రాట్టు, [18] సర్వశక్తుని సన్నిధిలో! (**1/2**)

فِىۡ مَقۡعَدِ صِدۡقٍ عِنۡدَ مَلِيۡكٍ مُّقۡتَدِرٍ ۝٥٥

*****

---

14) అల్లాహ్ (సు.త.) ఏదైనా చేయాలనుకుంటే, దానిని: 'అయిపో!' అని అంటాడు. అంతే అది అయిపోతుంది. చూ. 2:117, 3:47, 59, 6:73, 16:40, 19:35, 36:82, 40:68.

15) లేక *లౌహె-మ'హ్ఫూ'జ్*లో వ్రాయబడి ఉంది.

16) అంటే మానవుల కర్మలూ, మాటలూ అన్నీ వ్రాయబడి ఉన్నాయి చిన్నవిగానీ పెద్దవిగానీ, మంచివిగానీ చెడ్డవిగానీ!

17) *మఖ్'అద సిద్ఖిన్:* గౌరవప్రదమైన స్థానంలో - అంటే స్వర్గం.

18) చూడండి, 20:114 వ్యాఖ్యానం-63. ***

## 55. సూరహ్ అర్-ర'హ్మాన్

سُورَةُ الرَّحْمَن

*అర్-ర'హ్మాన్:* ***The Most Gracious,*** **అనంత కరుణామయుడు.** దీని పేరు **మొదటి** *ఆయత్*లోనే ఉంది. ఈ *సూరహ్‌*లో **78** *ఆయాతులు* ఉన్నాయి. చాలా మంది వ్యాఖ్యాతలు ఈ సూరహ్ **మదీనహ్** లో అవతరింపజేయబడిందని అంటారు. ఇది పునరుత్థానదినం గురించి వివరిస్తోంది. దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: "ఏమీ? మీరు మౌనం వహిస్తున్నారా? మీ కంటే జిన్నాతులు మేలు! రాత్రి నేను ఈ *సూరహ్‌*ను జిన్నాతులకు వినిపించినప్పుడు నేను: '*ఫబి అయ్యి ఆలాయి' రబ్బికుమా తుకజ్జ'బాన్.*' చదివినప్పుడల్లా, జిన్నాతులు దానికి జవాబుగా: '*ఓ మా ప్రభూ! మేము నీ యొక్క ఏ అనుగ్రహాలను కూడా నిరాకరించడం లేదు! సర్వస్తోత్రాలకు అర్హుడవు నీవు మాత్రమే!*' అని అన్నారు." (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం) ఈ సమూహపు **7** (50-56) *సూరాహ్‌లలో* ఇది **6**వది.

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

**1.** * **అనంత కరుణామయుడు**!

**2.** ఆయనే ఖుర్ఆన్‌ను నేర్పాడు.[1]

**3.** ఆయనే మానవుణ్ణి సృష్టించాడు.

**4.** ఆయనే అతనికి మాట్లాడటం నేర్పాడు.

**5.** సూర్యుడు మరియు చంద్రుడు ఒక నియమిత గమనాన్ని (నియమిత పరిధిలో) అనుసరిస్తున్నారు.

**6.** మరియు నక్షత్రాలు మరియు వృక్షాలు అన్నీ ఆయనకు సాష్టాంగం (*సజ్దా*) చేస్తున్నాయి. [2]

**7.** మరియు ఆయనే ఆకాశాన్ని పైకెత్తి ఉంచాడు మరియు ఆయనే త్రాసును

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

اَلرَّحْمٰنُ ①

عَلَّمَ الْقُرْاٰنَ ②

خَلَقَ الْاِنْسَانَ ③

عَلَّمَهُ الْبَيَانَ ④

اَلشَّمْسُ وَالْقَمَرُ بِحُسْبَانٍ ⑤

وَّالنَّجْمُ وَالشَّجَرُ يَسْجُدٰنِ ⑥

وَالسَّمَآءَ رَفَعَهَا وَوَضَعَ الْمِيْزَانَ ⑦

---

1) ఇది మక్కహ్ ముష్రికులకు ఇవ్వబడిన జవాబు. ఎందుకంటే వారు, దైవప్రవక్త ('స'అ.స.) మీద, ఈ ఖుర్ఆన్‌ను అతనికి ఒక మానవుడు నేర్పాడు అనే అపనింద మోపారు. కాని వాస్తవానికి అల్లాహ్ (సు.త.) దీనిని తన సందేశహరునికి నేర్పాడు మరియు అతను ('స'అ.స.) తమ అనుచరులకు (ర'ది.'అన్హుమ్) నేర్పారు, (ఫ'త్హ్ అల్-ఖదీర్).

2) చూడండి, 22:18.

నెలకొల్పాడు. [3]

**8.** మీరు తూకంలో వైపరీత్యానికి పాల్పడ కుండా ఉండేటందుకు! [4]

أَلَّا تَطْغَوْا فِي الْمِيزَانِ ⑧

**9.** మరియు న్యాయంగా తూకం చేయండి మరియు తూకంలో తగ్గించకండి.

وَأَقِيمُوا الْوَزْنَ بِالْقِسْطِ وَلَا تُخْسِرُوا الْمِيزَانَ ⑨

**10.** మరియు ఆయన, భూమిని సకల జీవరాసుల కొరకు పరచి ఉంచాడు.

وَالْأَرْضَ وَضَعَهَا لِلْأَنَامِ ⑩

**11.** అందులో రకరకాల ఫలాలు మరియు పొరలలో (పుష్పకోశాలలో) ఉండే ఖర్జూరపు పండ్లు ఉన్నాయి.

فِيهَا فَاكِهَةٌ وَالنَّخْلُ ذَاتُ الْأَكْمَامِ ⑪

**12.** మరియు దంట్లపై (పొరలలో చుట్టబడి)[5] ఉన్న ధాన్యం మరియు సుగంధ పుష్పాలు కూడా!

وَالْحَبُّ ذُو الْعَصْفِ وَالرَّيْحَانُ ⑫

**13.** అయితే మీరిరువురు (మానవులు మరియు జిన్నాతులు) మీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ⑬

**14.** ఆయన మానవుణ్ణి పెంకులాంటి శబ్దమిచ్చే మట్టితో [6] సృష్టించాడు.

خَلَقَ الْإِنسَانَ مِن صَلْصَالٍ كَالْفَخَّارِ ⑭

**15.** మరియు జిన్నాతులను అగ్ని జ్వాలలతో సృష్టించాడు. [7]

وَخَلَقَ الْجَانَّ مِن مَّارِجٍ مِّن نَّارٍ ⑮

**16.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏ యే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ⑯

**17.** ఆయనే రెండు తూర్పు (దిక్కు)లకు ప్రభువు మరియు రెండు పడమర (దిక్కు)లకు ప్రభువు. [8]

رَبُّ الْمَشْرِقَيْنِ وَرَبُّ الْمَغْرِبَيْنِ ⑰

---

3) అంటే ప్రపంచంలో న్యాయాన్ని నెలకొల్పాడు. చూడండి, 57:25, 42:17.
4) అంటే న్యాయానికి విరుద్ధంగా పోకండి, న్యాయాన్ని భంగపరచకండి.
5) *అల్-'అ'స్ఫు:* అంటే ఎండిన గడ్డి, గడ్డి పరక, పొట్టు, ఊక, పొర, ధాన్యపు దంట్లు ఎండి పోయిన తరువాత *'అ'స్ఫ్'*గా మారిపోతాయి. దానిని పశువులు తింటాయి.
6) *'సల్-'సాలిన్:* ఎండిన మట్టి. *ఫ'ఖ్ఖారున్:* మంటలో కాలిన మట్టి ఇంకా చూడండి, 15:26.
7) చూడండి, 15:27, 6:100 మరియు 37:158.
8) చూడండి, 37:5 మరియు 70:40.

| | |
|---|---|
| **18.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ⑱ |
| **19.** ఆయనే రెండు సాగర జలాలను పరస్పరం కలిసిపోవటానికి వదలిపెట్టాడు. | مَرَجَ الْبَحْرَيْنِ يَلْتَقِيٰنِ ⑲ |
| **20.** ఆ రెండింటి మధ్య, అవి అతిక్రమించలేని అడ్డుతెర వుంది. [9] | بَيْنَهُمَا بَرْزَخٌ لَّا يَبْغِيٰنِ ⑳ |
| **21.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ㉑ |
| **22.** ఆ రెండింటి నుండి ముత్యాలు మరియు పగడాలు వస్తాయి. | يَخْرُجُ مِنْهُمَا اللُّؤْلُؤُ وَالْمَرْجَانُ ㉒ |
| **23.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ㉓ |
| **24.** మరియు ఎత్తైన కొండల వలే సముద్రంలో పయనించే ఓడలు ఆయనకు చెందినవే! [10] | وَلَهُ الْجَوَارِ الْمُنْشَاٰتُ فِى الْبَحْرِ كَالْاَعْلَامِ ㉔ |
| **25.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ㉕ |
| **26.** దానిపై (భూమిపై) నున్నది ప్రతీదీ నశిస్తుంది; | كُلُّ مَنْ عَلَيْهَا فَانٍ ㉖ |
| **27.** మరియు మిగిలి వుండేది, కేవలం మహిమాన్వితుడు [11] మరియు పరమ | وَّيَبْقٰى وَجْهُ رَبِّكَ ذُو الْجَلٰلِ وَالْاِكْرَامِ ㉗ |

9) ఈ విషయం ఎన్నోవిధాలుగా బోధించబడింది: (i) భూమిపై మంచినీళ్ల నదులు, చెరువులు సరస్సులు మొదలైనవి మరియు ఉప్పునీటి సముద్రాలు, అన్నీ భూమి మీదనే ఉన్నా, వాటి రుచులు వేరువేరుగా ఉంటాయి. (ii) ఉప్పునీటి సముద్రాలలో మంచి నీటి ప్రవాహాలు ప్రవహిస్తూ ఉంటాయి. కాని అవి కలిసిపోవు. వాటి రుచి భిన్నంగానే ఉంటుంది. (iii) కొన్ని సముద్రాలలో, ఒక వైపు సముద్రపు నీళ్లు ఉప్పుగానూ మరొక వైపు నీళ్లు తియ్యగానూ ఉంటాయి. అవి ఎన్నటికీ కలువవు. చూ. **25:53.**

10) చూడండి, 42:32-34.

11) **జు'ల్-జలాల్ (85):** ***The Majesty,*** **మహిమాన్వితుడు, ఘనతగలవాడు,** **ఔన్నత్యుడు**, సర్వశ్రేష్ఠుడు. Possessor of Glory, Greatness, ప్రతాపం, వైభవం, రాజతేజస్సు గలవాడు, సార్వభౌముడు, మహత్వపూర్ణుడు, మహనీయుడు.

దాత[12] అయిన నీ ప్రభువు ముఖం (అస్తిత్వం) మాత్రమే![13]

28. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ (28)

29. భూమిలో మరియు ఆకాశాలలో నున్న ప్రతీదీ (తన అవసరాలకు) ఆయననే అర్థిస్తుంది. మరియు ప్రతి క్షణం (రోజు) ఆయన ఒక కార్యంలో నిమగ్నుడై ఉంటాడు.

يَسْـَٔلُهٗ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ كُلَّ يَوْمٍ هُوَ فِيْ شَاْنٍ ۚ (29)

30. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ (30)

31. (పాప) భారాలను మోసే మీరిద్దరు! [14] త్వరలోనే మేము మీ విషయం నిర్ణయించ గలము.

سَنَفْرُغُ لَكُمْ اَيُّهَ الثَّقَلٰنِ ۚ (31)

32. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ (32)

33. ఓ జిన్నాతుల మరియు మానవ జాతి వారలారా! ఒకవేళ మీరు ఆకాశాల మరియు భూమి యొక్క సరిహద్దుల నుండి బయటికి వెళ్ళిపోగలిగితే, వెళ్ళిపొండి! ఆయన (అల్లాహ్) యొక్క ఆదేశం (అధికారం) లేనిదే మీరు వాటి నుండి దాటి వెళ్ళిపోలేరు. [15]

يٰمَعْشَرَ الْجِنِّ وَالْاِنْسِ اِنِ اسْتَطَعْتُمْ اَنْ تَنْفُذُوْا مِنْ اَقْطَارِ السَّمٰوٰتِ وَالْاَرْضِ فَانْفُذُوْا ؕ لَا تَنْفُذُوْنَ اِلَّا بِسُلْطٰنٍ ۚ (33)

34. అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ (34)

---

12) **అల్-ఇక్రామ్:** ***The Glorious,*** **పరమదాత**, **గౌరవనీయుడు**. ***The Most Generous,*** Noble, Honourable, ఆదరణీయుడు, దాతృత్వుడు, మహోపకారి, ఉదారుడు, దివ్యుడు. చూ.55:78. **జుల్-జలాలి వల్-ఇక్రామ్ (85):** ***The Lord of Majesty & Glory,*** **గౌరవోన్నతలు గలవాడు, సర్వశ్రేష్ఠ దాత**. ఇది అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లలో ఒకటి.

13) చూడండి, 28:88.

14) **అస్-స'ఖలాన్:** దీని మరొక తాత్పర్యం: *'భూమికి భారమైన మీరిద్దరు!'* అని ఇవ్వబడింది. ఈ పదం జిన్నాతులు మరియు మానవుల కోసం వాడబడింది.

15) అల్లాహ్ (సు.త.) యొక్క విధివ్రాత నుండి పారిపోగల శక్తి ఎవ్వరికీ లేదు. ఎక్కడికి పారి పోగలరు? అల్లాహ్ (సు.త.) హద్దులో లేనిచోటు అనేదే లేదు!

| | |
|---|---|
| **35.** మీ ఇద్దరిపైకి అగ్నిజ్వాలలు మరియు పొగ[16] పంపబడతాయి. అప్పుడు మీరు ఎదుర్కోలేరు (మిమ్మల్ని మీరు కాపాడుకోలేరు). | يُرْسَلُ عَلَيْكُمَا شُوَاظٌ مِّنْ نَّارٍ ۙ وَّنُحَاسٌ فَلَا تَنْتَصِرٰنِ ۚ ﴿35﴾ |
| **36.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿36﴾ |
| **37.** మరియు ఆకాశం ప్రేలిపోయినప్పుడు అది మండే నూనెగా ఎర్రగా మారిపోతుంది.[17] | فَاِذَا انْشَقَّتِ السَّمَآءُ فَكَانَتْ وَرْدَةً كَالدِّهَانِ ۚ ﴿37﴾ |
| **38.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿38﴾ |
| **39.** ఇక, ఆ రోజు ఏ మానవునితో గానీ, లేక ఏ జిన్నాతునితో గానీ అతని పాపాలను గురించి అడగడం జరుగదు.[18] | فَيَوْمَئِذٍ لَّا يُسْـَٔلُ عَنْ ذَنْۢبِهٖۤ اِنْسٌ وَّلَا جَآنٌّ ۚ ﴿39﴾ |
| **40.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿40﴾ |
| **41.** ఈ నేరస్తులు వారి వారి ముఖ చిహ్నాలతోనే గుర్తింపబడతారు. అప్పుడు వారు, వారి ముంగురులు మరియు కాళ్ళు పట్టి లాగబడతారు.[19] | يُعْرَفُ الْمُجْرِمُوْنَ بِسِيْمٰهُمْ فَيُؤْخَذُ بِالنَّوَاصِيْ وَالْاَقْدَامِ ۚ ﴿41﴾ |
| **42.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿42﴾ |
| **43.** ఈ నేరస్తులు అసత్యమని తిరస్కరిస్తూ వుండిన నరకం ఇదే! | هٰذِهٖ جَهَنَّمُ الَّتِيْ يُكَذِّبُ بِهَا الْمُجْرِمُوْنَ ۘ ﴿43﴾ |
| **44.** వారు దాని (ఆ నరకం) మరియు సలసల కాగే నీటి మధ్య అటూ ఇటూ తిరుగుతూ ఉంటారు. | يَطُوْفُوْنَ بَيْنَهَا وَبَيْنَ حَمِيْمٍ اٰنٍ ۚ ﴿44﴾ |
| **45.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు? | فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿45﴾ ع |

---

16) **ను'హాసున్:** దీని మరొక అర్థం కరిగిన **రాగి** లేక ఇత్తడి.

17) **అద్దిహాను:** దీని మరొక అర్థం ఎర్ర చర్మం (పచ్చిది లేదా శుభ్రం చేసింది).

18) చూడండి, 18:49 వారి, నాలుకలు, చేతులు మరియు కాళ్ళు వారికి వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయి. ఇంకా చూడండి, 24:24.

19) చూడండి, 96:15-16.

**46.** మరియు ఎవడైతే తన ప్రభువు సన్నిధిలో హాజరు కావలసి ఉంటుందనే భయం కలిగి ఉంటాడో, అతనికి రెండు స్వర్గవనాలుంటాయి.

وَلِمَنْ خَافَ مَقَامَ رَبِّهِۦ جَنَّتَانِ ﴿46﴾

**47.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ ءَالَآءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿47﴾

**48.** అవి రెండూ అనేక శాఖల (వృక్షాల)తో నిండి ఉంటాయి. [20]

ذَوَاتَآ أَفْنَانٍ ﴿48﴾

**49.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ ءَالَآءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿49﴾

**50.** ఆ రెండింటిలో రెండు సెలయేళ్ళు ప్రవహిస్తూ ఉంటాయి. [21]

فِيهِمَا عَيْنَانِ تَجْرِيَانِ ﴿50﴾

**51.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ ءَالَآءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿51﴾

**52.** ఆ రెండింటిలో ప్రతిఫలం జోడుగా (రెండు రకాలుగా) ఉంటుంది.

فِيهِمَا مِن كُلِّ فَٰكِهَةٍ زَوْجَانِ ﴿52﴾

**53.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ ءَالَآءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿53﴾

**54.** వారు దళసరి అస్తరు గల పట్టు తివాచీల మీద ఆనుకొని కూర్చొని ఉంటారు. మరియు ఆ రెండు స్వర్గవనాల ఫలాలు దగ్గరగా అందు బాటులో ఉంటాయి.[22]

مُتَّكِـِٔينَ عَلَىٰ فُرُشٍۭ بَطَآئِنُهَا مِنْ إِسْتَبْرَقٍ ۚ وَجَنَى ٱلْجَنَّتَيْنِ دَانٍ ﴿54﴾

**55.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ ءَالَآءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿55﴾

**56.** అందులో తమ దృష్టిని ఎల్లప్పుడూ క్రిందికి వంచి ఉంచే నిర్మల కన్యలుంటారు. వారిని ఇంతకు పూర్వం ఏ మానవుడు గానీ, ఏ జిన్నాతుడు గానీ తాకి ఉండడు. [23]

فِيهِنَّ قَٰصِرَٰتُ ٱلطَّرْفِ لَمْ يَطْمِثْهُنَّ إِنسٌ قَبْلَهُمْ وَلَا جَآنٌّ ﴿56﴾

**57.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فَبِأَيِّ ءَالَآءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ﴿57﴾

---

20) చూడండి, 32:17 స్వర్గంలో ఉన్న భోగభాగ్యాలు ఎవ్వరూ ఊహించలేరు.
21) ఒక సెలయేరు పేరు *తస్నీమ్*, మరొక దాని పేరు *సల్సబీల్*.
22) చూడండి, 18:31.
23) చూడండి, 56:35-36, 38:52.

كَأَنَّهُنَّ الْيَاقُوتُ وَالْمَرْجَانُ ۝58

**58.** వారు కెంపులను (మాణిక్యాలను) మరియు పగడాలను పోలి ఉంటారు.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝59

**59.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

هَلْ جَزَاءُ الْإِحْسَانِ إِلَّا الْإِحْسَانُ ۝60

**60.** సత్కార్యానికి మంచి ప్రతిఫలం తప్ప మరేమైనా ఉంటుందా?

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝61

**61.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

وَمِنْ دُونِهِمَا جَنَّتَانِ ۝62

**62.** మరియు ఆ రెండే కాక ఇంకా రెండు స్వర్గవనాలు ఉంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝63

**63.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

مُدْهَامَّتَانِ ۝64

**64.** అవి దట్టంగా ముదురుపచ్చగా ఉంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝65

**65.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِمَا عَيْنَانِ نَضَّاخَتَانِ ۝66

**66.** ఆ రెండింటిలో, పొంగిపొరలే రెండు సెలయేళ్ళు ఉంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝67

**67.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِمَا فَاكِهَةٌ وَنَخْلٌ وَرُمَّانٌ ۝68

**68.** ఆ రెండింటిలో ఫలాలు, ఖర్జూరాలు మరియు దానిమ్మలు ఉంటాయి.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝69

**69.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

فِيهِنَّ خَيْرَاتٌ حِسَانٌ ۝70

**70.** వాటిలో గుణవంతులు, సౌందర్యవతులైన స్త్రీలు ఉంటారు.

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝71

**71.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

حُورٌ مَقْصُورَاتٌ فِي الْخِيَامِ ۝72

**72.** నిర్మలమైన, శీలవంతులైన స్త్రీలు (హూర్) డేరాలలో ఉంటారు.[24]

فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝73

**73.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

---

24) చూడండి, 55:56, 52:20, 44:54, 38:52 మరియు 37:48.

لَمْ يَطْمِثْهُنَّ اِنْسٌ قَبْلَهُمْ وَلَا جَآنٌّ ج ﴿74﴾

**74.** ఆ స్త్రీలను ఇంతకు ముందు ఏ మానవుడు కాని, ఏ జిన్నాతుడు కాని తాకి ఉండడు.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿75﴾

**75.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?

مُتَّكِـِٕيْنَ عَلٰى رَفْرَفٍ خُضْرٍ وَّعَبْقَرِيٍّ حِسَانٍ ج ﴿76﴾

**76.** వారు అందమైన తివాచీల మీద ఆకు పచ్చని దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు.

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿77﴾

**77.** అయితే మీరిరువురు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను నిరాకరిస్తారు?[25]

تَبٰرَكَ اسْمُ رَبِّكَ ذِى الْجَلٰلِ وَالْاِكْرَامِ ع ﴿78﴾

**78.** మహిమాన్వితుడు మరియు పరమ దాత [26] అయిన నీ ప్రభువు పేరే సర్వ శ్రేష్ఠమైనది (శుభప్రదమైనది). [27] **(5/8)**

*****

---

25) ఈ *ఆయత్,* ఈ *సూరహ్‌లో* **31** సార్లు వచ్చింది. అల్లాహ్ (సు.త.) ఈ *సూరహ్‌లో* స్వర్గంలో ప్రసాదించబడే అన్నిరకాల సౌకర్యాలను, భోగ భాగ్యాలను వివరించిన తరువాత, ఈప్రశ్న వేశాడు. అంతేకాక నరక శిక్ష తరువాత కూడా ఈ ప్రశ్న వేశాడు. అంటే మీరు దాని నుండి ఎందుకు తప్పించుకోవటానికి ప్రయత్నించరు? అని అర్థం. **రెండవది:** ఏమిటంటే, జిన్నాతులకు కూడా మానవులవలే బుద్ధి మరియు మంచి-చెడును అర్థంచేసుకునే విచక్షణా శక్తి ఉంది. కావున వారు కూడా ఏక దైవారాధన చేయటానికి ఆజ్ఞాపించబడ్డారు. సర్వ సృష్టిలో కేవలం ఈ రెండు రకాల జీవులు మాత్రమే – బుద్ధి మరియు విచక్షణా శక్తి ప్రసాదించ బడటం వల్ల – పరీక్షకు గురిచేయ బడ్డారు. అందులో నెగ్గినవారికి స్వర్గం మరియు నెగ్గని వారికి నరకం. **మూడవది:** అల్లాహ్ (సు.త.) ప్రసాదించిన సుఖ-సంతోషాలను అనుభవించటం *ముస్త'హబ్.* ఈ *ఆయత్* మళ్ళీ మళ్ళీ చెప్పే **నాలుగవ ఉద్దేశ్యం:** అల్లాహ్ (సు.త.) కు అవిధేయులై ఉండటం నుండి ఆపటం. ఎందుకంటే ఆయనే (సు.త.) ఈ అనుగ్రహాలన్నింటినీ ప్రసాదించాడు. కావున దైవప్రవక్త ('స'అ.స.) దీనికి జవాబుగా అన్నారు: *'ఓ మా ప్రభూ! మేము నీ యొక్క ఏ అనుగ్రహాన్ని కూడా నిరాకరించడం లేదు, సర్వస్తోత్రాలకు అర్హుడవు నీవే!'* (తిర్మిజీ', అల్బానీ ప్రమాణీకం).

26) చూడండి, 55:27 వ్యాఖ్యానం-12.

27) **తబారక,** *బరకతున్:* అంటే ఎల్లప్పుడు శాశ్వతంగా ఉండే మేలు. ఆయన దగ్గర ఎల్లప్పుడు మేలే ఉంది. కొందరు దీని అర్థం, ఎంతో శుభదాయకమైనది, సర్వశ్రేష్ఠమైనది అని అన్నారు. ఆయన పేరే ఇంత శ్రేష్ఠమైనదైతే ఆయన స్వయంగా ఎంత గొప్పవాడు, మహిమ గలవాడు మరియు శుభాలను ప్రసాదించేవాడు కాగలడు! ***

## 56. సూరహ్ అల్-వాఖి'అహ్

سُوْرَةُ الْوَاقِعَةِ

*అల్-వాఖి'అహ్:* రానున్న **సంఘటన.** ఇది **సంపదల** సూరహ్ అని ప్రఖ్యాతి చెందింది. "దీనిని ప్రతి రోజు రాత్రి చదివే వాడు ఎన్నడూ పస్తులుండడు." కాని ఈ ప్రవచనం, ప్రమాణీకమైనది కాదు. (అల్బానీ). పునరుత్థానం గురించి ఇందు వివరాలున్నాయి. ఈ *సూరహ్* **మక్కహ్** మొదటి కాలానికి చెందినది. **96** *ఆయాతులున్న* ఈ *సూరహ్* పేరు **మొదటి** *ఆయత్* నుండి తీసుకోబడింది. ఈ *సూరాహ్‌*లన్నీ **దివ్య జ్ఞానం మరియు పరలోక జీవితాన్ని** గురించి చర్చించాయి. ఈ సమూహపు 7 (50-56) *సూరాహ్‌లలో* ఇది **చివరిది**.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

اِذَا وَقَعَتِ الۡوَاقِعَةُ ۙ‏ ①

**1.** * సంభవించేది (ప్రళయం) సంభవించినపుడు; [1]

لَيۡسَ لِوَقۡعَتِهَا كَاذِبَةٌ ‌ۘ‏ ②

**2.** అది సంభవించటంలో ఎలాంటి అసత్యమునకు ఆస్కారమే లేదు.

خَافِضَةٌ رَّافِعَةٌ ۙ‏ ③

**3.** అది కొందరిని హీనపరుస్తుంది, మరి కొందరిని ఉన్నతికి చేర్చుతుంది. [2]

اِذَا رُجَّتِ الۡاَرۡضُ رَجًّا ۙ‏ ④

**4.** భూమి తీవ్ర కంపనంతో కంపించినపుడు;

وَّبُسَّتِ الۡجِبَالُ بَسًّا ۙ‏ ⑤

**5.** మరియు పర్వతాలు పొడిగా మార్చబడినపుడు;

فَكَانَتۡ هَبَآءً مُّنۡۢبَثًّا ۙ‏ ⑥

**6.** అప్పుడు అవి ఎగిరే ధూళి రేణువుల్లా అయిపోతాయి;

وَّكُنۡتُمۡ اَزۡوَاجًا ثَلٰثَةً ؕ‏ ⑦

**7.** మరియు మీరు **మూడు వర్గాలుగా** విభజింపబడతారు.

فَاَصۡحٰبُ الۡمَيۡمَنَةِ ۙ مَاۤ اَصۡحٰبُ الۡمَيۡمَنَةِ ؕ‏ ⑧

**8.** ఇక కుడి పక్షం వారు, ఆ కుడి పక్షము వారి (అదృష్టం) గురించి ఏమని చెప్పేది? [3]

---

1) అనివార్య సంఘటన అంటే, అంతిమ ఘడియ, పునరుత్థాన దినం.

2) అల్లాహ్ (సు.త.) ఆజ్ఞను అనుసరించినవారు పైకెత్తబడతారు. వాటిని తిరస్కరించిన వారు హీనపరచబడతారు.

3) కుడి పక్షం వారంటే తమ కర్మ పత్రాలు కుడిచేతిలో ఇవ్వబడే వారు. అంటే స్వర్గానికి అర్హులైన వారు. చూడండి, 74:39.

| | |
|---|---|
| **9.** మరియు ఎడమ పక్షం వారు![4] ఎడమ పక్షం వారి (దురదృష్టం) గురించి ఏమి చెప్పేది? | وَاَصۡحٰبُ الۡمَشۡـَٔمَةِ ۙ مَاۤ اَصۡحٰبُ الۡمَشۡـَٔمَةِ ؕ‏ ﴿9﴾ |
| **10.** మరియు (ఇహలోకంలో విశ్వాసంలో) ముందు వున్నవారు (స్వర్గంలో కూడా) ముందుంటారు. | وَالسّٰبِقُوۡنَ السّٰبِقُوۡنَ ۚ ﴿10﴾ |
| **11.** అటువంటి వారు (అల్లాహ్) సాన్నిధ్యాన్ని పొందుతారు. | اُولٰٓـئِكَ الۡمُقَرَّبُوۡنَ‌ ۚ ﴿11﴾ |
| **12.** వారు అనుగ్రహభరితమైన స్వర్గ వనాలలో ఉంటారు. | فِىۡ جَنّٰتِ النَّعِيۡمِ ﴿12﴾ |
| **13.** మొదటి తరాల వారిలో నుండి చాలా మంది; | ثُلَّةٌ مِّنَ الۡاَوَّلِيۡنَ ۙ ﴿13﴾ |
| **14.** మరియు తరువాత తరాల వారిలో నుండి కొంత మంది. | وَقَلِيۡلٌ مِّنَ الۡاٰخِرِيۡنَ ؕ ﴿14﴾ |
| **15.** వారు (బంగారు) తీగలతో నేయబడిన పీఠాలపై ఉంటారు; | عَلٰى سُرُرٍ مَّوۡضُوۡنَةٍ ۙ ﴿15﴾ |
| **16.** ఒకరి కొకరు ఎదురెదురుగా, వాటి మీద దిండ్లకు ఆనుకొని కూర్చొని ఉంటారు.[5] | مُّتَّكِـِٕيۡنَ عَلَيۡهَا مُتَقٰبِلِيۡنَ ﴿16﴾ |
| **17.** వారి చుట్టు ప్రక్కలలో చిరంజీవులైన (నిత్య బాల్యం గల) బాలురు (సేవకులు) తిరుగుతూ ఉంటారు. | يَطُوۡفُ عَلَيۡهِمۡ وِلۡدَانٌ مُّخَلَّدُوۡنَ ۙ ﴿17﴾ |
| **18.** (మధువు) ప్రవహించే చెలమల నుండి నింపిన పాత్రలు, గిన్నెలు మరియు కప్పులలతో! | بِاَكۡوَابٍ وَّ اَبَارِيۡقَ ۙ وَكَاۡسٍ مِّنۡ مَّعِيۡنٍ ۙ ﴿18﴾ |
| **19.** దాని వలన వారికి తలనొప్పిగానీ లేక మత్తుగానీ కలుగదు. | لَّا يُصَدَّعُوۡنَ عَنۡهَا وَلَا يُنۡزِفُوۡنَ ۙ ﴿19﴾ |
| **20.** మరియు వారు కోరే పండ్లూ, ఫలాలు ఉంటాయి. | وَفَاكِهَةٍ مِّمَّا يَتَخَيَّرُوۡنَ ۙ ﴿20﴾ |
| **21.** మరియు వారు ఇష్టపడే పక్షుల మాంసం.[6] | وَلَحۡمِ طَيۡرٍ مِّمَّا يَشۡتَهُوۡنَ ؕ ﴿21﴾ |

---

4) వామ (ఎడమ) పక్షం వారు అంటే తమ కర్మ పత్రాలు ఎడమచేతిలో ఇవ్వబడిన వారు. అంటే నరకానికి అర్హులైన వారు. చూడండి, 90:19.

5) చూడండి, 15:47.

6) చూడండి, **32:17**.

| | |
|---|---|
| **22.** మరియు అందమైన కన్నులు గల సుందరాంగులు (*'హూరున్'*); | وَحُوْرٌ عِيْنٌ ﴿٢٢﴾ |
| **23.** దాచబడిన ముత్యాలవలే! | كَاَمْثَالِ اللُّؤْلُؤِ الْمَكْنُوْنِ ﴿٢٣﴾ |
| **24.** ఇదంతా వారు చేస్తూ ఉండిన వాటికి (సత్కార్యాలకు) ప్రతిఫలంగా! | جَزَآءًۢ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٢٤﴾ |
| **25.** అందులో వారు వ్యర్థమైన మాటలు గానీ, పాప విషయాలు గానీ వినరు. [7] | لَا يَسْمَعُوْنَ فِيْهَا لَغْوًا وَّلَا تَاْثِيْمًا ﴿٢٥﴾ |
| **26.** "శాంతి (సలాం) శాంతి (సలాం)!" అనే మాటలు తప్ప! [8] | اِلَّا قِيْلًا سَلٰمًا سَلٰمًا ﴿٢٦﴾ |
| **27.** మరియు కుడిపక్షం వారు! కుడి పక్షం వారి (అదృష్టం) గురించి ఏమి చెప్పేది! | وَاَصْحٰبُ الْيَمِيْنِ ۙ مَآ اَصْحٰبُ الْيَمِيْنِ ﴿٢٧﴾ |
| **28.** వారు ముళ్ళు లేని రేగు (*సిద్ర్*) చెట్ల మధ్య! [9] | فِيْ سِدْرٍ مَّخْضُوْدٍ ﴿٢٨﴾ |
| **29.** మరియు ఒకదానిపై ఒకటి దట్టంగా పేరుకున్న అరటి గెలలు; | وَّطَلْحٍ مَّنْضُوْدٍ ﴿٢٩﴾ |
| **30.** మరియు వ్యాపించి ఉన్న నీడలు; [10] | وَّظِلٍّ مَّمْدُوْدٍ ﴿٣٠﴾ |
| **31.** మరియు ఎల్లప్పుడు ప్రవహించే నీరు; | وَّمَآءٍ مَّسْكُوْبٍ ﴿٣١﴾ |
| **32.** మరియు సమృద్ధిగా ఉన్న పండ్లు, ఫలాలు; | وَّفَاكِهَةٍ كَثِيْرَةٍ ﴿٣٢﴾ |
| **33.** ఎడతెగకుండా మరియు అంతం కాకుండా (ఉండే వనాలలో); | لَّا مَقْطُوْعَةٍ وَّلَا مَمْنُوْعَةٍ ﴿٣٣﴾ |
| **34.** మరియు ఎత్తైన ఆసనాల మీద (కూర్చొని) ఉంటారు. [11] | وَّفُرُشٍ مَّرْفُوْعَةٍ ﴿٣٤﴾ |
| **35.** నిశ్చయంగా, మేము వారిని (ఆ కన్యలను) ప్రత్యేకంగా ప్రభవింపజేశాము; | اِنَّآ اَنْشَاْنٰهُنَّ اِنْشَآءً ﴿٣٥﴾ |

---

7) ప్రాపంచిక జీవితంలో పోట్లాటలు, ఏవగింపులు, అసహ్యాలు స్వంత అన్నదమ్ముల మధ్య కూడా తప్పవు. కాని స్వర్గవాసుల మధ్య ఇటువంటి వ్యర్థపు మాటలు ఎన్నడూ జరగవు.

8) చూడండి, 19:62.

9) చూడండి, 53:14.

10) చూడండి, 4:57.

11) కొందరు వ్యాఖ్యాతలు: *'ఫురుషిన్'* - శబ్దానికి, భార్యలు అని అర్థమిచ్చారు. మరియు *'మర్ఫూ'అతిన్'* అంటే మంచి, పెద్ద స్థానాలు గలవారు అని.

36. మరియు వారిని (నిర్మలమైన) కన్యలుగా చేశాము; [12]

فَجَعَلۡنٰهُنَّ اَبۡكَارًا ۟

37. వారు ప్రేమించేవారు గానూ, సమ వయస్సు గలవారు గానూ (ఉంటారు); [13]

عُرُبًا اَتۡرَابًا ۟

38. కుడి పక్షం వారి కొరకు.

لِّاَصۡحٰبِ الۡيَمِيۡنِ ۟

39. మొదటి తరాల వారిలో నుండి చాలా మంది;

ثُلَّةٌ مِّنَ الۡاَوَّلِيۡنَ ۟

40. మరియు తరువాత తరాల వారిలో నుండి (కూడా) చాలా మంది ఉంటారు.

وَثُلَّةٌ مِّنَ الۡاٰخِرِيۡنَ ۟

41. ఇక ఎడమ పక్షం వారు! ఎడమ పక్షం వారి (దురదృష్టం) గురించి ఏమి చెప్పేది?

وَاَصۡحٰبُ الشِّمَالِ ۙ مَاۤ اَصۡحٰبُ الشِّمَالِ ۟

42. వారు దహించే నరకాగ్నిలో మరియు సలసల కాగే నీటిలో;

فِىۡ سَمُوۡمٍ وَّحَمِيۡمٍ ۟

43. మరియు నల్లటి పొగ ఛాయలో (ఉంటారు).

وَّظِلٍّ مِّنۡ يَّحۡمُوۡمٍ ۟

44. అది చల్లగానూ ఉండదు మరియు అహ్లాదకరం గానూ ఉండదు;

لَّا بَارِدٍ وَّلَا كَرِيۡمٍ ۟

45. నిశ్చయంగా, వారు ఇంతకు ముందు చాలా భోగ-భాగ్యాలలో పడి ఉండిరి;

اِنَّهُمۡ كَانُوۡا قَبۡلَ ذٰلِكَ مُتۡرَفِيۡنَ ۟

46. మరియు వారు ఘోరమైన పాపాలపై హఠము చేసేవారు;

وَكَانُوۡا يُصِرُّوۡنَ عَلَى الۡحِنۡثِ الۡعَظِيۡمِ ۟

47. మరియు వారు ఇలా అనేవారు: "ఏమీ? మేము మరణించి, మట్టిగా మరియు ఎముకలుగా మారి పోయిన తరువాత కూడా మళ్ళీ (సజీవులుగా) లేపబడతామా?

وَكَانُوۡا يَقُوۡلُوۡنَ ۙ اَٮِٕذَا مِتۡنَا وَكُنَّا تُرَابًا وَّعِظَامًا ءَاِنَّا لَمَبۡعُوۡثُوۡنَ ۟

48. "మరియు పూర్వీకులైన మా తాత-ముత్తాతలు కూడానా?"

اَوَ اٰبَآؤُنَا الۡاَوَّلُوۡنَ ۟

49. వారితో ఇలా అను: "నిశ్చయంగా, పూర్వీకులు మరియు తరువాత వారు కూడాను!

قُلۡ اِنَّ الۡاَوَّلِيۡنَ وَالۡاٰخِرِيۡنَ ۟

12) సద్వర్తనులైన స్త్రీలు చనిపోయి నప్పుడు ఎంత వృద్ధులుగా ఉన్నా, పునరుత్థాన దినమున యవ్వన కన్యలుగా లేపబడతారు. వారు నిత్యం యవ్వన స్థితిలోనే ఉంటారు.

13) చూడండి, 38:52 మరియు 78:33.

**50.** "వారందరూ ఆ నిర్ణీత రోజు, ఆ సమయమున సమావేశపరచబడతారు.

**51.** "ఇక నిశ్చయంగా, మార్గభ్రష్టులైన ఓ అసత్యవాదులారా!

**52.** "మీరు *జఖ్ఖూమ్* చెట్టు (ఫలాల)ను తింటారు.[14]

**53.** "దానితో కడుపులు నింపుకుంటారు.

**54.** "తరువాత, దాని మీద సలసల కాగే నీరు త్రాగుతారు.

**55.** "వాస్తవానికి మీరు దానిని దప్పికగొన్న ఒంటెలవలే త్రాగుతారు."

**56.** తీర్పుదినం నాడు (ఈ ఎడమపక్షం వారికి లభించే) ఆతిథ్యం ఇదే!

**57.** మిమ్మల్ని మేమే సృష్టించాము; అయితే మీరెందుకు ఇది సత్యమని నమ్మరు?

**58.** ఏమీ? మీరెప్పుడైనా, మీరు విసర్జించే వీర్యబిందువును గమనించారా?

**59.** ఏమీ? మీరా, దానిని సృష్టించే వారు? లేక మేమా దాని సృష్టికర్తలము?

**60.** మేమే మీ కోసం మరణం నిర్ణయించాము మరియు మమ్మల్ని అధిగమించేది ఏదీ లేదు;

**61.** మీ రూపాలను మార్చివేసి మీరు ఎరుగని (ఇతర రూపంలో) మిమ్మల్ని సృష్టించటం నుండి!

**62.** మరియు వాస్తవానికి మీ మొదటి సృష్టిని గురించి మీరు తెలుసుకున్నారు; అయితే మీరెందుకు గుణపాఠం నేర్చుకోరు?

**63.** ఏమీ? మీరు దుక్కి, దున్ని నాటే వాటిని గమనించారా?

**64.** మీరా వాటిని పండించేది? లేక మేమా వాటిని పండించే వారము?

لَمَجْمُوْعُوْنَ ۙ اِلٰى مِيْقَاتِ يَوْمٍ مَّعْلُوْمٍ ⑤⓪

ثُمَّ اِنَّكُمْ اَيُّهَا الضَّآلُّوْنَ الْمُكَذِّبُوْنَ ۙ ⑤①

لَاٰكِلُوْنَ مِنْ شَجَرٍ مِّنْ زَقُّوْمٍ ۙ ⑤②

فَمَالِـُٔوْنَ مِنْهَا الْبُطُوْنَ ۚ ⑤③

فَشٰرِبُوْنَ عَلَيْهِ مِنَ الْحَمِيْمِ ۚ ⑤④

فَشٰرِبُوْنَ شُرْبَ الْهِيْمِ ؕ ⑤⑤

هٰذَا نُزُلُهُمْ يَوْمَ الدِّيْنِ ؕ ⑤⑥

نَحْنُ خَلَقْنٰكُمْ فَلَوْلَا تُصَدِّقُوْنَ ⑤⑦

اَفَرَءَيْتُمْ مَّا تُمْنُوْنَ ؕ ⑤⑧

ءَاَنْتُمْ تَخْلُقُوْنَهٗۤ اَمْ نَحْنُ الْخٰلِقُوْنَ ⑤⑨

نَحْنُ قَدَّرْنَا بَيْنَكُمُ الْمَوْتَ وَمَا نَحْنُ بِمَسْبُوْقِيْنَ ۙ ⑥⓪

عَلٰٓى اَنْ نُّبَدِّلَ اَمْثَالَكُمْ وَنُنْشِئَكُمْ فِيْ مَا لَا تَعْلَمُوْنَ ⑥①

وَلَقَدْ عَلِمْتُمُ النَّشْاَةَ الْاُوْلٰى فَلَوْلَا تَذَكَّرُوْنَ ⑥②

اَفَرَءَيْتُمْ مَّا تَحْرُثُوْنَ ؕ ⑥③

ءَاَنْتُمْ تَزْرَعُوْنَهٗۤ اَمْ نَحْنُ الزّٰرِعُوْنَ ⑥④

---

14) చూడండి, 38:52 మరియు 78:33.

**65.** మేము తలచుకుంటే, దానిని పొట్టుగా మార్చివేయగలము, అప్పుడు మీరు ఆశ్చర్యంతో లబోదిబోమంటూరు.

لَوْ نَشَآءُ لَجَعَلْنٰهُ حُطَامًا فَظَلْتُمْ تَفَكَّهُوْنَ ﴿65﴾

**66.** (మీరు అనే వారు): "నిశ్చయంగా, మేము నష్టపోయామే!

اِنَّا لَمُغْرَمُوْنَ ﴿66﴾

**67.** "కాదు కాదు, మేము దరిద్రులం అయ్యాము (అంతా పోగొట్టుకున్నాము)!"

بَلْ نَحْنُ مَحْرُوْمُوْنَ ﴿67﴾

**68.** ఏమీ? మీరెప్పుడైనా మీరు త్రాగే నీటిని గురించి ఆలోచించారా?

اَفَرَءَيْتُمُ الْمَآءَ الَّذِىْ تَشْرَبُوْنَ ﴿68﴾

**69.** మీరా దానిని మేఘాల నుండి కురిపించే వారు? లేక మేమా దానిని కురిపించేవారము?

ءَاَنْتُمْ اَنْزَلْتُمُوْهُ مِنَ الْمُزْنِ اَمْ نَحْنُ الْمُنْزِلُوْنَ ﴿69﴾

**70.** మేము తలచుకుంటే దానిని ఎంతో ఉప్పుగా ఉండేలా చేసేవారము! అయినా మీరెందుకు కృతజ్ఞతలు చూపరు?

لَوْ نَشَآءُ جَعَلْنٰهُ اُجَاجًا فَلَوْلَا تَشْكُرُوْنَ ﴿70﴾

**71.** మీరు రాజేసే అగ్నిని గమనించారా?

اَفَرَءَيْتُمُ النَّارَ الَّتِىْ تُوْرُوْنَ ﴿71﴾

**72.** దాని వృక్షాన్ని పుట్టించినవారు మీరా? లేక దానిని ఉత్పత్తి చేసినది మేమా? [15]

ءَاَنْتُمْ اَنْشَاْتُمْ شَجَرَتَهَآ اَمْ نَحْنُ الْمُنْشِـُٔوْنَ ﴿72﴾

**73.** మేము దానిని, (నరకాగ్నిని) జ్ఞప్తికి తెచ్చేదిగా మరియు ప్రయాణీకులకు (అవసరం గలవారికి) ప్రయోజనకారిగా చేశాము. [16]

نَحْنُ جَعَلْنٰهَا تَذْكِرَةً وَّمَتَاعًا لِّلْمُقْوِيْنَ ﴿73﴾

**74.** కావున సర్వోత్తముడైన నీ ప్రభువు నామాన్ని స్తుతించు. (**3/4**)

فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيْمِ ﴿74﴾

**75.** * ఇక నేను అస్తమించే నక్షత్రాల సాక్షిగా చెబుతున్నాను. [17]

فَلَآ اُقْسِمُ بِمَوٰقِعِ النُّجُوْمِ ﴿75﴾

**76.** మరియు నిశ్చయంగా, మీరు గమనించగలిగితే, ఈ శపథం ఎంతో గొప్పది!

وَاِنَّهٗ لَقَسَمٌ لَّوْ تَعْلَمُوْنَ عَظِيْمٌ ﴿76﴾

---

15) అంటే అన్ని రకాల ఇంధనాలు, బొగ్గు, పెట్రోలు, మొదలైనవి చెట్ల నుంచే వస్తాయని.

16) 'హదీస్'లో 3 వస్తువుల నుండి ఎవ్వరినీ ఆపకూడదని ఉంది: అవి **నీరు, ఆహారం** మరియు **అగ్ని**, (అబూ-దావూద్, సునన్ ఇబ్నె-మాజా, ఇబ్నె-కసీ'ర్ వ్యాఖ్యానం).

17) దీని అర్థం ఈ విధంగా కూడా ఇవ్వబడింది: ఇక నేను క్రమక్రమంగా అవతరింపజేయబడిన ఖుర్ఆన్ సాక్షిగా చెబుతున్నాను. (తబరీ, ఇబ్నె-కసీర్)

**77.** నిశ్చయంగా, ఈ ఖుర్ఆన్ దివ్యమైనది (గౌరవప్రదమైనది).

اِنَّهٗ لَقُرۡاٰنٌ كَرِيۡمٌۙ ‏﴿77﴾

**78.** సురక్షితమైన [18] గ్రంథంలో (వ్రాయబడి) ఉన్నది.

فِىۡ كِتٰبٍ مَّكۡنُوۡنٍۙ ‏﴿78﴾

**79.** దానిని [19] పరిశుద్ధులు తప్ప మరెవ్వరూ తాకలేరు.

لَّا يَمَسُّهٗۤ اِلَّا الۡمُطَهَّرُوۡنَؕ ‏﴿79﴾

**80.** ఇది సర్వలోకాల ప్రభువు తరఫు నుండి అవతరింపజేయబడింది.

تَنۡزِيۡلٌ مِّنۡ رَّبِّ الۡعٰلَمِيۡنَ ‏﴿80﴾

**81.** ఏమీ? మీరు ఈ సందేశాన్ని [20] తేలికగా తీసుకుంటున్నారా?

اَفَبِهٰذَا الۡحَدِيۡثِ اَنۡتُمۡ مُّدۡهِنُوۡنَۙ ‏﴿81﴾

**82.** మరియు (అల్లాహ్) మీకు ప్రసాదిస్తున్న జీవనోపాధికి (కృతజ్ఞతలు) చూపక, వాస్తవానికి ఆయనను మీరు తిరస్కరిస్తున్నారా? [21]

وَتَجۡعَلُوۡنَ رِزۡقَكُمۡ اَنَّكُمۡ تُكَذِّبُوۡنَ‏ ﴿82﴾

**83.** అయితే (చనిపోయే వాడి) ప్రాణం గొంతు లోనికి వచ్చినపుడు, మీరెందుకు (ఆపలేరు)?

فَلَوۡلَاۤ اِذَا بَلَغَتِ الۡحُلۡقُوۡمَۙ ‏﴿83﴾

**84.** మరియు అప్పుడు మీరు (ఏమీ చేయలేక) చూస్తూ ఉండిపోతారు.

وَاَنۡتُمۡ حِيۡنَئِذٍ تَنۡظُرُوۡنَۙ ‏﴿84﴾

**85.** మరియు అప్పుడు, మేము అతనికి మీకంటే చాలా దగ్గరలో ఉంటాము, కాని మీరు చూడలేక పోతారు. [22]

وَنَحۡنُ اَقۡرَبُ اِلَيۡهِ مِنۡكُمۡ وَلٰكِنۡ لَّا تُبۡصِرُوۡنَ‏ ﴿85﴾

---

18) అంటే *లౌ'హె-మ'హ్ఫూ''జ్.*

19) దానిని అంటే, *లౌ'హె-మ'హ్ఫూ''జ్*. పరిశుద్ధులు అంటే దైవదూతలు (అలైహిమ్ స.), అని కొందరి అభిప్రాయం. మరికొందరు దానిని అంటే, ఖుర్ఆన్, అని అన్నారు. దానిని ఆకాశం నుండి అవతరింపజేస్తున్న వారు కేవలం దైవదూతలే (అలైహిమ్ స.)! సత్య-తిరస్కా రులు అపోహలు లేపినట్లు, షైతానులు కాదు. ఎందుకంటే వారు దానిని తాకలేరు. చూ. 85:21-22.

20) సందేశమంటే ఇక్కడ ఖుర్ఆన్ అని 'హదీస్'లో పేర్కొనబడింది.

21) పైది నోబుల్ ఖుర్ఆన్ తాత్పర్యం. *'మరియు మీరు తిరస్కరిస్తూ ఉండటమే మీ జీవనూ పాధిగా చేసుకుంటున్నారా?'?'* (జూనాగఢి)

22) ఇక్కడ కొందరు అల్లాహ్ (సు.త.) తన జ్ఞానంతో మీ దగ్గరలో ఉన్నాడనీ, మరికొందరు (తబరీ / నోబుల్ ఖుర్ఆన్) ఇక్కడ దీని భావం ప్రాణం తీసే దైవదూతలు (అలైహిమ్ స.లు) అనీ, వ్యాఖ్యానించారు.

فَلَوْلَآ اِنْ كُنْتُمْ غَيْرَ مَدِيْنِيْنَ ﴿٨٦﴾

**86.** ఒకవేళ మీరు ఎవరి అదుపాజ్ఞలో (ఆధీనంలో) లేరనుకుంటే;

تَرْجِعُوْنَهَآ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿٨٧﴾

**87.** మీరు సత్యవంతులే అయితే దాన్ని (పోయే ప్రాణాన్ని) తిరిగి రప్పించుకోండి?

فَاَمَّآ اِنْ كَانَ مِنَ الْمُقَرَّبِيْنَ ﴿٨٨﴾

**88.** కాని అతడు (మరణించే వాడు), (అల్లాహ్) సాన్నిధ్యాన్ని పొందినవాడైతే! [23]

فَرَوْحٌ وَّرَيْحَانٌ ۙ وَّجَنَّتُ نَعِيْمٍ ﴿٨٩﴾

**89.** అతని కొరకు సుఖసంతోషాలు మరియు మధుర భక్ష్యాలు మరియు పరమానందకరమైన స్వర్గవనం ఉన్నాయి.

وَاَمَّآ اِنْ كَانَ مِنْ اَصْحٰبِ الْيَمِيْنِ ﴿٩٠﴾

**90.** మరియు ఎవడైతే కుడిపక్షం వారికి చెందినవాడో! [24]

فَسَلٰمٌ لَّكَ مِنْ اَصْحٰبِ الْيَمِيْنِ ﴿٩١﴾

**91.** అతనితో: "నీకు శాంతి కలుగు గాక (సలాం)! నీవు కుడిపక్షం వారిలో చేరావు." (అని అనబడుతుంది).

وَاَمَّآ اِنْ كَانَ مِنَ الْمُكَذِّبِيْنَ الضَّآلِّيْنَ ﴿٩٢﴾

**92.** మరియు ఎవడైతే, అసత్యవాదులు, మార్గభ్రష్టులైన వారిలో చేరుతాడో! [25]

فَنُزُلٌ مِّنْ حَمِيْمٍ ﴿٩٣﴾

**93.** అతని ఆతిథ్యానికి సలసల కాగే నీరు ఉంటుంది.

وَّتَصْلِيَةُ جَحِيْمٍ ﴿٩٤﴾

**94.** మరియు భగభగ మండే నరకాగ్నిలో ప్రవేశం ఉంటుంది.

اِنَّ هٰذَا لَهُوَ حَقُّ الْيَقِيْنِ ﴿٩٥﴾

**95.** నిశ్చయంగా, ఇది రూఢి అయిన సత్యం!

فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيْمِ ﴿٩٦﴾

**96.** కావున సర్వోత్తముడైన నీ ప్రభువు నామాన్ని స్తుతించు. [26]

*****

23) సూరహ్ మొదట్లో పేర్కొన్న 3 రకాల వారిలో వీరు మొదటి రకానికి చెందిన వారు.

24) వీరు రెండవ రకానికి చెందినవారు.

25) వీరు మూడవ రకానికి చెందినవారు. వీరు *అస్'హాబ్ అల్-మష్అమ* అని, ఈ సూరహ్ మొదట్లో పేర్కొనబడ్డారు.

26) 'హదీస్'లో వచ్చింది: రెండు పదాలు అల్లాహ్ (సు.త.)కు ఎంతో ప్రియమైనవి. ఉచ్చరించటానికి సులభమైనవి మరియు ప్రతిఫలం రీత్యా బరువైనవి. **''సుబ్'హానల్లాహి వ బి'హమ్‌దిహీ, సుబ్'హానల్లాహిల్ 'అ''జీమ్!''** ('స. బు'ఖారీ, 'స. ముస్లిం). ***

## 57. సూరహ్ అల్-'హదీద్

سُورَةُ الحَدِيدِ

ఈ సూరహ్ 8వ హిజ్రీ ప్రాంతంలో **మదీనహ్** లో అవతరింపజేయబడింది. *అల్-'హదీదు:* **ఇనుము.** దీని పేరు 25వ *ఆయత్* నుండి తీసుకోబడింది. ఇందులో 29 *ఆయాతులు* ఉన్నాయి. ఇంతవరకు దాదాపు 9/10 వంతులు ఖుర్ఆన్ పూర్తి అయ్యింది. మిగిలిన 1/10 భాగాన్ని 2 భాగాలలో విభజించవచ్చు. **మొదటి** భాగంలో 10 *సూరాహ్‌లు* ఉన్నాయి, 57-66 వరకు. ఇవన్నీ **మదీనహ్** లో అవతరింపజేయబడ్డాయి. ప్రతి ఒక్కటి **సాంఘిక జీవితపు** విషయాన్ని వివరిస్తోంది. **రెండవ** భాగంలో 48 *సూరాహ్‌లు,* 67-114 వరకు ఉన్నాయి. ఇవి చిన్న చిన్న **మక్కహ్** *సూరాహ్‌లు,* కొన్ని తప్ప. ప్రతి ఒక్కటి **ధర్మ విషయాలను** బోధిస్తోంది. ఈ సూరహ్ వినయ-విధేయతలను బోధిస్తోంది, అహంకారాన్ని ఖండిస్తోంది. ఈ సమూహపు 10 (57-66) **మదీనహ్** సూరాహ్‌లలో ఇది **మొదటిది**

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

سَبَّحَ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ۚ وَهُوَ الۡعَزِيۡزُ الۡحَكِيۡمُ ①

**1.** ఆకాశాలలో మరియు భూమిలో ఉన్న సమస్తము, అల్లాహ్ పవిత్రతను కొనియాడు తున్నాయి.[1] మరియు ఆయన సర్వ శక్తిమంతుడు, మహా వివేకవంతుడు.

لَهٗ مُلۡكُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ۚ يُحۡىٖ وَيُمِيۡتُ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَىۡءٍ قَدِيۡرٌ ②

**2.** ఆకాశాలపైననూ, భూమిపైననూ సామ్రాజ్యాధిపత్యం ఆయనదే. ఆయనే జీవింపజేస్తాడు మరియు మరణింపజేస్తాడు. మరియు ఆయన ప్రతిదీ చేయగల సామర్థ్యం (అధికారం) కలవాడు.

هُوَ الۡاَوَّلُ وَالۡاٰخِرُ وَالظَّاهِرُ وَالۡبَاطِنُ ۚ وَهُوَ بِكُلِّ شَىۡءٍ عَلِيۡمٌ ③

**3.** ఆయనే ప్రథమం మరియు ఆయనే అంతం[2] మరియు ఆయనే ప్రత్యక్షుడు మరియు ఆయనే పరోక్షుడు.[3] మరియు

---

1) చూడండి, 17:44, 21:79.

2) దైవప్రవక్త ('స'అస) ప్రవచనం: 'కాలం, అనేది మానవుని జ్ఞానపరిధికి మించినది, కాని దానిని అల్లాహ్ (సు.త.) సృష్టించాడు.'

3) ప్రతి వస్తువు చివరకు అల్లాహ్ (సు.త.) వద్దకే చేరుతుంది. ఎందుకంటే ఆయన (సు.త.) ప్రతి దానికి మూలం. ఆయన ప్రతిదానికి – మరే ఇతర దానికంటే – తన జ్ఞానపరంగా సమీపంలో ఉన్నాడు.

**అల్-అవ్వలు (73):** ***The First,*** **ప్రథముడు. మొట్ట మొదటి వాడు,** ఆద్యుడు, ఆరంభం, సర్వ సృష్టి రాసుల సృష్టికి పూర్వమే ఉన్నవాడు.

ఆయనే ప్రతిదాని గురించి జ్ఞానం గలవాడు.

هُوَ الَّذِىۡ خَلَقَ السَّمٰوٰتِ وَالۡاَرۡضَ فِىۡ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسۡتَوٰى عَلَى الۡعَرۡشِؕ يَعۡلَمُ مَا يَلِجُ فِى الۡاَرۡضِ وَمَا يَخۡرُجُ مِنۡهَا وَمَا يَنۡزِلُ مِنَ السَّمَآءِ وَمَا يَعۡرُجُ فِيۡهَا ؕ وَهُوَ مَعَكُمۡ اَيۡنَ مَا كُنۡتُمۡ ؕ وَاللّٰهُ بِمَا تَعۡمَلُوۡنَ بَصِيۡرٌ ④

4. ఆయనే ఆకాశాలను మరియు భూమిని ఆరు దినములలో (అయ్యామ్‌లలో) సృష్టించిన వాడు, తరువాత ఆయన సింహాసనాన్ని ('అర్ష్‌ను) అధిష్ఠించాడు.[4] భూమి లోకి పోయేది మరియు దాని నుండి బయటికి వచ్చేది మరియు ఆకాశం నుండి దిగేది మరియు దానిలోకి ఎక్కేది అంతా ఆయనకు తెలుసు.[5] మరియు మీరెక్కడున్నా ఆయన మీతో పాటు ఉంటాడు. మరియు అల్లాహ్ మీరు చేసేదంతా చూస్తున్నాడు.

لَهٗ مُلۡكُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ وَاِلَى اللّٰهِ تُرۡجَعُ الۡاُمُوۡرُ ⑤

5. ఆకాశాలపై మరియు భూమిపై సామ్రాజ్యాధిపత్యం ఆయనదే మరియు అన్ని వ్యవహారాలు (నిర్ణయానికై) అల్లాహ్ వైపునకే తీసుకుపోబడతాయి.

يُوۡلِجُ الَّيۡلَ فِى النَّهَارِ وَيُوۡلِجُ النَّهَارَ فِى الَّيۡلِ ؕ وَهُوَ عَلِيۡمٌۢ بِذَاتِ الصُّدُوۡرِ ⑥

6. ఆయనే రాత్రిని పగటిలోకి ప్రవేశింపజేస్తాడు మరియు పగటిని రాత్రిలోకి ప్రవేశింపజేస్తాడు.[6] మరియు ఆయనకు హృదయాలలో ఉన్న విషయాలన్నీ బాగా తెలుసు.

اٰمِنُوۡا بِاللّٰهِ وَرَسُوۡلِهٖ وَاَنۡفِقُوۡا مِمَّا

7. అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తను విశ్వసించండి, ఆయన మిమ్మల్ని

---

**అల్-ఆఖరు** (74):***The Last,* అంతిముడు.** అంతము, కడపటి, **చివరికి మిగిలేవాడు**, సర్వ సృష్టి రాసుల వినాశం తరువాత కూడా ఉండేవాడు, The End.

**అజ్-'జాహిరు (75): *The Evident,* ప్రత్యక్షుడు.** Ascendant or Predominant, over all things, the Outward. అల్లాహుతఆలా తన జ్ఞానంతో ప్రతిచోట ఉంటాడు. ఆయన ఉనికి ఆయన యొక్క ఎడతెగని, నిరంతర కార్య-పరిణామాలలో విషదమవుతుంది. గోచరుడు, **బాహ్యుము**.

**అల్-బాతిను (76): *The Hidden,* గుప్తుడు,** పరోక్షుడు. He who knows the secret and hidden things. He who is veiled from the eyes, imaginations of created beings. **అగోచరుడు**, దృష్టికి గోచరించని, గూఢము, గోప్యమైన, మరుగైన వాడు. ఇవి అల్లాహ్ (సు.త.) అత్యుత్తమ పేర్లు.

4) చూడండి, 7:54; 10:3, 32:4 మొదలైన వాటిలో ఈ వాక్యం ఉంది.

5) చూడండి, 34:2.

6) అంటే కొన్ని దినాలు రాత్రి పెద్దది పగలు చిన్నదిగా ఉంటాయి, మరికొన్ని దినాలు పగలు పెద్దది మరియు రాత్రి చిన్నదిగా ఉంటాయి.

جَعَلَكُمْ مُّسْتَخْلَفِيْنَ فِيْهِ ؕ فَالَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَاَنْفَقُوْا لَهُمْ اَجْرٌ كَبِيْرٌ ⑦

ఉత్తరాధికారులుగా చేసిన వాటి నుండి (దానంగా) ఖర్చుపెట్టండి. [7] మీలో ఎవరైతే విశ్వసించి తమ ధనాన్ని (దానముగా) ఖర్చు చేస్తారో, వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

وَمَا لَكُمْ لَا تُؤْمِنُوْنَ بِاللّٰهِ ۚ وَالرَّسُوْلُ يَدْعُوْكُمْ لِتُؤْمِنُوْا بِرَبِّكُمْ وَقَدْ اَخَذَ مِيْثَاقَكُمْ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ⑧

**8.** మరియు మీకేమయింది? మీరు (వాస్తవానికి) విశ్వాసులే అయితే? మీరెందుకు అల్లాహ్‌ను విశ్వసించరు? మరియు ప్రవక్త, మిమ్మల్ని మీ ప్రభువును విశ్వసించండని పిలుస్తున్నాడు మరియు వాస్తవానికి మీచేత ప్రమాణం కూడా చేయించుకున్నాడు. [8]

هُوَ الَّذِىْ يُنَزِّلُ عَلٰى عَبْدِهٖۤ اٰيٰتٍۭ بَيِّنٰتٍ لِّيُخْرِجَكُمْ مِّنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ ؕ وَاِنَّ اللّٰهَ بِكُمْ لَرَءُوْفٌ رَّحِيْمٌ ⑨

**9.** తన దాసుని (ము'హమ్మద్)పై స్పష్టమైన ఆయాత్ (సూచనలు) అవతరింపజేసేవాడు ఆయనే! అతను వాటి ద్వారా మిమ్మల్ని అంధకారం నుండి వెలుతురులోకి తీసుకు రావటానికి. మరియు నిశ్చయంగా, అల్లాహ్ మిమ్మల్ని ఎంతో కనికరించేవాడు, అపార కరుణాప్రదాత.

وَمَا لَكُمْ اَلَّا تُنْفِقُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ وَلِلّٰهِ مِيْرَاثُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ لَا يَسْتَوِىْ مِنْكُمْ مَّنْ اَنْفَقَ مِنْ قَبْلِ الْفَتْحِ وَقٰتَلَ ؕ اُولٰٓئِكَ اَعْظَمُ دَرَجَةً مِّنَ الَّذِيْنَ اَنْفَقُوْا مِنْۢ بَعْدُ وَقٰتَلُوْا ؕ وَكُلًّا

**10.** మరియు మీకేమయింది? మీరెందుకు అల్లాహ్ మార్గంలో ఖర్చుపెట్టడం లేదు? ఆకాశాలు మరియు భూమి యొక్క వారసత్వం అల్లాహ్‌కే చెందుతుంది. [9] (మక్కహ్) విజయానికి ముందు (అల్లాహ్ మార్గంలో) ఖర్చుపెట్టిన వారితో మరియు పోరాడిన వారితో, (మక్కహ్ విజయం తరువాత పోరాడిన వారు మరియు ఖర్చు పెట్టిన వారు) సమానులు కాజాలరు!

---

7) మానవుడు, 'నా సొమ్ము, నా సొమ్ము' అంటాడు. వాస్తవానికి, (i) నీవు **తిని త్రాగి** ఖర్చు చేసింది, (ii) నీవు **తొడిగి** చించింది మరియు (iii) నీవు **అల్లాహ్** (సు.త.) **మార్గంలో** ఖర్చు చేసింది మాత్రమే నీ సొమ్ము. వీటిని విడిచి మిగతాదంతా ఇతరులదే. ('స'హీ'హ్ ముస్లిం; ముస్నద్ అ'హ్మద్, 4/24).

8) చూడండి, 7:172 అల్లాహ్ (సు.త.) తన దాసుల చేత ఈ ప్రమాణం చేయించాడు.

9) చూడండి, 15:23.

وَّعَدَ اللّٰهُ الْحُسْنٰى ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ﴿۱۰﴾

అలాంటి వారి స్థానం (విజయం తరువాత అల్లాహ్ మార్గంలో) ఖర్చు పెట్టిన మరియు పోరాడిన వారికంటే గొప్పది. కాని వారందరికీ అల్లాహ్ ఉత్తమమైన (ప్రతిఫల) వాగ్దానం చేశాడు.[10] మరియు మీరు చేసేదంతా అల్లాహ్ బాగా ఎరుగును.

مَنْ ذَا الَّذِىْ يُقْرِضُ اللّٰهَ قَرْضًا حَسَنًا فَيُضٰعِفَهٗ لَهٗ وَلَهٗۤ اَجْرٌ كَرِيْمٌ ﴿۱۱﴾

**11.** అల్లాహ్‌కు ఉత్తమమైన అప్పు ఇచ్చే వాడు ఎవడు? ఆయన దానిని ఎన్నోరెట్లు హెచ్చించి తిరిగి అతనికి ఇస్తాడు[11] మరియు అతనికి శ్రేష్ఠమైన ప్రతిఫలం (స్వర్గం) ఉంటుంది.

يَوْمَ تَرَى الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ يَسْعٰى نُوْرُهُمْ بَيْنَ اَيْدِيْهِمْ وَبِاَيْمَانِهِمْ بُشْرٰىكُمُ الْيَوْمَ جَنّٰتٌ تَجْرِىْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ؕ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿۱۲﴾

**12.** ఆ దినమున నీవు విశ్వాసులైన పురుషులను మరియు విశ్వాసులైన స్త్రీలను చూస్తే, వారి వెలుగు, వారి ముందు నుండి మరియు వారి కుడి వైపు నుండి పరిగెత్తుతూ ఉంటుంది.[12] (వారితో ఇలా అనబడు తుంది): "ఈ రోజు మీకు క్రింద సెలయేర్లు ప్రవహించే స్వర్గవనాల శుభవార్త ఇవ్వబడు తోంది, మీరందులో శాశ్వతంగా ఉంటారు!

---

10) దైవప్రవక్త ('స'అ.స.) ప్రవచనం: "మీరు నా అనుచరులు (ర'ది.'అన్హుమ్‌లను) ఎవ్వరినీ నిందించకండి. ఎవరి చేతిలో నా ప్రాణముందో ఆయన (సు.త.) ప్రమాణం, మీలో ఎవడైనా ఉ'హుద్ పర్వతమంత బంగారాన్ని అల్లాహ్ (సు.త.) మార్గంలో ఖర్చుచేసినా, అది నా అనుచరుడు (*'స'హాబీ*) ఖర్చుచేసిన ఒక్క *ముద్* లేక *సగం ముద్* తో సమానం కాజాలదు." ('స'హీ'హ్ బు'ఖారీ, 'స'హీ'హ్ ముస్లిం).

11) ఇటువంటి వాక్యం కోసం చూడండి, **2:245** అల్లాహ్ (సు.త.)కు మంచి అప్పు ఇవ్వడం అంటే అల్లాహ్ (సు.త.) మార్గంలో ఖర్చుచేయటం లేక దానం చేయటం. మానవుడు అల్లాహ్ (సు.త.) మార్గంలో ఖర్చుచేసేది, అతనికి అల్లాహ్ (సు.త.) అనుగ్రహించి ప్రసాదించినవే! అయినా అల్లాహ్ (సు.త.) దానిని అప్పుగా పేర్కొనటం కేవలం ఆయన (సు.త.) అనుగ్రహం మరియు కనికరం. ఆయన (సు.త.) దానికి అదేవిధంగా ప్రతిఫలం ఒసంగుతాడు, ఏ విధంగానైతే అప్పు తీర్చడం విధిగా చేయబడిందో!

12) ఈ విషయం *పుల్ సరాత్‌*పై జరుగుతుంది. ఈ జ్యోతి వారి సత్కార్యాల ఫలితం. దాని వల్ల వారు సులభంగా స్వర్గపు త్రోవను ముగించుకుంటారు. ఇబ్నెకసీ'ర్‌లో మరియు ఇబ్నె జరీర్‌లో '*వ బిఅయ్‌మానిహిమ్*,'ను ఇలాబోధించారు:'వారి కుడిచేతులలో వారి కర్మపత్రాలుంటాయి.'

ఇదే ఆ గొప్ప విజయం (సాఫల్యం)." 13

يَوْمَ يَقُوْلُ الْمُنٰفِقُوْنَ وَالْمُنٰفِقٰتُ لِلَّذِيْنَ اٰمَنُوا انْظُرُوْنَا نَقْتَبِسْ مِنْ نُّوْرِكُمْ ۚ قِيْلَ ارْجِعُوْا وَرَآءَكُمْ فَالْتَمِسُوْا نُوْرًا ؕ فَضُرِبَ بَيْنَهُمْ بِسُوْرٍ لَّهٗ بَابٌ ؕ بَاطِنُهٗ فِيْهِ الرَّحْمَةُ وَظَاهِرُهٗ مِنْ قِبَلِهِ الْعَذَابُ ⑬

**13.** ఆ రోజు కపట-విశ్వాసులైన పురుషులు మరియు కపట-విశ్వాసులైన స్త్రీలు విశ్వాసులతో ఇలా అంటారు: 14 "మీరు మా కొరకు కొంచెం వేచి ఉండండి, మేము మీ వెలుగు నుండి కొంచెం తీసుకుంటాము." 15 వారితో ఇలా అనబడుతుంది: "మీరు వెనుకకు మరలిపొండి, తరువాత వెలుగు కొరకు వెతకండి!" అప్పుడు వారి మధ్య ఒక గోడ నిలబెట్టబడుతుంది. దానికి ఒక ద్వార ముంటుంది, దాని లోపలివైపు కారుణ్య ముంటుంది 16 మరియు దాని బయటవైపు శిక్ష ఉంటుంది. 17

يُنَادُوْنَهُمْ اَلَمْ نَكُنْ مَّعَكُمْ ؕ قَالُوْا بَلٰى وَلٰكِنَّكُمْ فَتَنْتُمْ اَنْفُسَكُمْ وَتَرَبَّصْتُمْ وَارْتَبْتُمْ وَغَرَّتْكُمُ الْاَمَانِيُّ حَتّٰى جَآءَ اَمْرُ اللّٰهِ وَغَرَّكُمْ بِاللّٰهِ الْغَرُوْرُ ⑭

**14.** (బయట నున్న కపట-విశ్వాసులు) ఇలా అరుస్తారు: "ఏమీ? మేము మీతోపాటు ఉండేవాళ్ళం కాదా?" (విశ్వాసులు) ఇలా జవాబిస్తారు: "ఎందుకు ఉండలేదు? కానీ వాస్తవానికి మిమ్మల్ని మీరు స్వయంగా పరీక్షకు గురిచేసుకున్నారు. మీరు మా (నాశనం కోసం) వేచి ఉన్నారు. మరియు మీరు (పునరుత్థానాన్ని) సందేహిస్తూ ఉన్నారు మరియు మీ తుచ్ఛమైన కోరికలు మిమ్మల్ని మోసపుచ్చాయి. చివరకు అల్లాహ్ నిర్ణయం వచ్చింది. మరియు ఆ మోసగాడు (షై'తాన్) మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోసపుచ్చాడు.18

---

13) ఈ మాటలు వారి స్వాగతం కొరకు వేచి ఉండే దైవదూతలు ('అలైహిమ్.స.) పలుకుతారు.

14) చూడండి, 29:11.

15) కపట-విశ్వాసులైన స్త్రీ పురుషులు కొంత దూరం విశ్వాసుల వెలుగులో నడిచిన తరువాత, అల్లాహ్ (సు.త.) వారిపై చీకటిని విధిస్తాడు. అప్పుడు వారు అలా పలుకుతారు.

16) అంటే స్వర్గం.

17) అంటే నరకం.

18) చూడండి, 31:33.

فَالْيَوْمَ لَا يُؤْخَذُ مِنْكُمْ فِدْيَةٌ
وَّلَا مِنَ الَّذِيْنَ كَفَرُوْا ۭ مَاْوٰىكُمُ
النَّارُ ۭ هِيَ مَوْلٰىكُمْ ۭ وَبِئْسَ
الْمَصِيْرُ ⑮

**15.** కావున ఈ రోజు మీ నుండి ఏవిధమైన పరిహారం తీసుకోబడదు. మరియు సత్య-తిరస్కారుల నుండి కూడా తీసుకోబడదు. మీ నివాసం నరకమే, అదే మీ ఆశ్రయం. [19] ఎంత చెడ్డ గమ్యస్థానం!" (**7/8**)

اَلَمْ يَاْنِ لِلَّذِيْنَ اٰمَنُوْٓا اَنْ تَخْشَعَ
قُلُوْبُهُمْ لِذِكْرِ اللّٰهِ وَمَا نَزَلَ مِنَ
الْحَقِّ ۙ وَلَا يَكُوْنُوْا كَالَّذِيْنَ اُوْتُوا
الْكِتٰبَ مِنْ قَبْلُ فَطَالَ عَلَيْهِمُ
الْاَمَدُ فَقَسَتْ قُلُوْبُهُمْ ۭ وَكَثِيْرٌ
مِّنْهُمْ فٰسِقُوْنَ ⑯

**16.** * ఏమీ? విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావవనతో కృంగిపోయి, ఆయన అవతరింపజేసిన సత్యానికి విధేయులయ్యే సమయం ఇంకా రాలేదా? పూర్వ గ్రంథ ప్రజల్లాగా వారు కూడా మారిపోకూడదు. ఎందుకంటే చాలా కాలం గడిచి పోయినందుకు వారి హృదయాలు కఠినమై పోయాయి. మరియు వారిలో చాలా మంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు. [20]

اِعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يُحْيِ الْاَرْضَ بَعْدَ
مَوْتِهَا ۭ قَدْ بَيَّنَّا لَكُمُ الْاٰيٰتِ
لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ⑰

**17.** బాగా తెలుసుకోండి! నిశ్చయంగా అల్లాహ్, భూమి చనిపోయిన తరువాత, దానికి మళ్ళీ జీవం పోస్తాడు – మీరు అర్థం చేసుకునేందుకు – వాస్తవానికి మేము ఈ సూచనలను మీకు స్పష్టంగా తెలుపు తున్నాము.

اِنَّ الْمُصَّدِّقِيْنَ وَالْمُصَّدِّقٰتِ
وَاَقْرَضُوا اللّٰهَ قَرْضًا حَسَنًا
يُّضٰعَفُ لَهُمْ وَلَهُمْ اَجْرٌ كَرِيْمٌ ⑱

**18.** నిశ్చయంగా విధిదానం (*'జకాత్*) చేసే పురుషులు మరియు విధిదానం చేసే స్త్రీలు మరియు అల్లాహ్‌కు మంచి అప్పు ఇచ్చే వారికి, ఆయన దానిని ఎన్నోరెట్లు పెంచి (తిరిగి) ఇస్తాడు. [21] మరియు వారికి గొప్ప ప్రతిఫలం ఉంటుంది.

---

19) *మౌలా*: కార్యకర్త, యజమాని, సంరక్షకుడు, కర్తవ్యాన్ని నిర్వహించేవాడు స్నేహితుడు, సహచరుడు, ఎల్లప్పుడు తోడుగా ఉండేవాడు. నరకపు కర్తవ్యం శిక్ష విధించటమే!

20) చూడండి, 5:13.

21) ఒకదానికి **10** రెట్లు, **700** రెట్లు లేక అంతకంటే అధికంగా కూడా ఇస్తాడు. ఈ ఎక్కువ రెట్ల పుణ్యం వారి మాలిన్య రహితం, ఆవశ్యకత మరియు ఖర్చుచేసిన చోటు మరియు కాలాన్ని బట్టి ఉంటాయి. ఏ విధంగానైతే ఇంతకు ముందు పేర్కొనబడిందో ఫత్హ్ మక్కహ్ కు మొదట ఖర్చుచేసిన వారికి, దాని తరువాత ఖర్చుచేసిన వారికంటే ఎక్కువ పుణ్యముందని.

**19.** మరియు ఎవరైతే అల్లాహ్‌ను మరియు ఆయన ప్రవక్తలను విశ్వసిస్తారో, అలాంటి వారే - తమ ప్రభువు వద్ద - సత్యసంధులు మరియు అమరవీరులు. వారికి వారి ప్రతిఫలం మరియు జ్యోతి లభిస్తాయి. కాని ఎవరైతే సత్యాన్ని తిరస్కరిస్తారో మరియు మా *ఆయాతులను* అబద్ధాలని అంటారో, అలాంటి వారు తప్పక భగభగ మండే నరకాగ్ని వాసులవుతారు.

وَالَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖٓ اُولٰٓئِكَ هُمُ الصِّدِّيْقُوْنَ ۖ وَالشُّهَدَآءُ عِنْدَ رَبِّهِمْ ؕ لَهُمْ اَجْرُهُمْ وَنُوْرُهُمْ ؕ وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَآ اُولٰٓئِكَ اَصْحٰبُ الْجَحِيْمِ ⑲

**20.** బాగా తెలుసుకోండి! నిశ్చయంగా, ఇహలోక జీవితం, ఒక ఆట మరియు ఒక వినోదం మరియు ఒక అలంకారం మరియు మీరు పరస్పరం గొప్పలు చెప్పుకోవడం మరియు సంపద మరియు సంతానం విషయంలో ఆధిక్యత పొందటానికి ప్రయత్నించడం మాత్రమే.[22] దాని దృష్టాంతం ఆ వర్షం వలే ఉంది: దాని (వర్షం) వల్ల పెరిగే పైరు రైతులకు ఆనందం కలిగిస్తుంది.[23] ఆ పిదప అది ఎండిపోయి పసుపు పచ్చగా మారిపోతుంది. ఆ పిదప అది పొట్టుగా మారిపోతుంది. కాని పరలోక జీవితంలో మాత్రం (దుష్టులకు) బాధాకరమైన శిక్ష మరియు (సత్పురుషులకు) అల్లాహ్ నుండి క్షమాపణ మరియు ఆయన ప్రసన్నత ఉంటాయి. కావున ఇహలోక జీవితం కేవలం మోసగించే భోగభాగ్యాలు మాత్రమే.

اِعْلَمُوْٓا اَنَّمَا الْحَيٰوةُ الدُّنْيَا لَعِبٌ وَّلَهْوٌ وَّزِيْنَةٌ وَّتَفَاخُرٌۢ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِى الْاَمْوَالِ وَالْاَوْلَادِ ؕ كَمَثَلِ غَيْثٍ اَعْجَبَ الْكُفَّارَ نَبَاتُهٗ ثُمَّ يَهِيْجُ فَتَرٰىهُ مُصْفَرًّا ثُمَّ يَكُوْنُ حُطَامًا ؕ وَفِى الْاٰخِرَةِ عَذَابٌ شَدِيْدٌ ۙ وَّمَغْفِرَةٌ مِّنَ اللّٰهِ وَرِضْوَانٌ ؕ وَمَا الْحَيٰوةُ الدُّنْيَآ اِلَّا مَتَاعُ الْغُرُوْرِ ⑳

---

22) చూడండి, 38:27 మరియు 23:115.

23) **అల్-కుఫ్ఫారు:** అంటే ఇక్కడ **రైతు** అనే అర్థంలో వాడబడింది. అంటే దాచేవాడు, రైతు భూమిలో విత్తనాలను దాచుతాడు. అదేవిధంగా సత్య-తిరస్కారుల హృదయాలలో అల్లాహ్ (సు.త.) మరియు అంతిమ దినపు తిరస్కారం దాగి ఉంటుంది.

سَابِقُوْٓا اِلٰى مَغْفِرَةٍ مِّنْ رَّبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا كَعَرْضِ السَّمَآءِ وَالْاَرْضِ ۙ اُعِدَّتْ لِلَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ ۭ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ۭ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿21﴾

**21.** మీ ప్రభువు క్షమాపణ వైపునకు మరియు ఆకాశం మరియు భూమి యొక్క వైశాల్యమంతటి విశాలమైన స్వర్గం వైపునకు పరుగెత్తండి. అది అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తలను విశ్వసించే వారి కొరకు సిద్ధపరచ బడిఉంది. ఇది అల్లాహ్ అనుగ్రహం, ఆయన తాను కోరినవారికి దానిని ప్రసాదిస్తాడు. మరియు అల్లాహ్ అనుగ్రహశాలి, సర్వోత్తముడు.

مَآ اَصَابَ مِنْ مُّصِيْبَةٍ فِي الْاَرْضِ وَلَا فِيْٓ اَنْفُسِكُمْ اِلَّا فِيْ كِتٰبٍ مِّنْ قَبْلِ اَنْ نَّبْرَاَهَا ۭ اِنَّ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ﴿22﴾

**22.** భూమి మీద గానీ లేదా స్వయంగా మీ మీద గానీ విరుచుకుపడే ఏ ఆపద అయినా సరే! మేము దానిని సంభవింపజేయక ముందే గ్రంథంలో వ్రాయబడకుండా లేదు. నిశ్చ యంగా, ఇది అల్లాహ్‌కు ఎంతో సులభం. [24]

لِّكَيْلَا تَاْسَوْا عَلٰى مَا فَاتَكُمْ وَلَا تَفْرَحُوْا بِمَآ اٰتٰىكُمْ ۭ وَاللّٰهُ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُوْرِ ﴿23﴾

**23.** ఇదంతా మీరు పోయిన దానికి నిరాశ చెందకూడదని మరియు మీకు ఇచ్చిన దానికి సంతోషంతో ఉప్పొంగి పోరాదని. [25] మరియు అల్లాహ్ బడాయీలు చెప్పుకునేవారూ, గర్వించేవారూ అంటే ఇష్టపడడు.

الَّذِيْنَ يَبْخَلُوْنَ وَيَاْمُرُوْنَ النَّاسَ بِالْبُخْلِ ۭ وَمَنْ يَّتَوَلَّ فَاِنَّ اللّٰهَ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ﴿24﴾

**24.** ఎవరైతే స్వయంగా పిసినారితనం చూపుతూ [26] ఇతరులను కూడా పిసినారితనం చేయమని పురికొలుపుతారో మరియు ఎవడైతే (సత్యం నుండి) వెనుదిరుగుతాడో, వాడు (తెలుసుకోవాలి) నిశ్చయంగా అల్లాహ్ స్వయం సమృద్ధుడు (నిరపేక్షాపరుడు), సర్వ స్తోత్రాలకు అర్హుడని!

---

24) అల్లాహ్ (సు.త.)కు జరిగింది జరగబోయేదీ అన్ని విషయాల జ్ఞానముంది. కాబట్టి ఆయన సృష్టి ఆరంభించకముందే అంతా ఒక గ్రంథంలో వ్రాసి పెట్టాడు. అదే ఖద్ర్ / **తఖ్దీర్**, (స. ముస్లిం).

25) మూమిన్ బాధ కలిగినప్పుడు సహనం వహిస్తాడు మరియు సంతోషం కలిగినప్పుడు అల్లాహ్ (సు.త.)కు కృతజ్ఞుడవుతాడు. ఎందుకంటే అతను అది తన శ్రమ కాదు అల్లాహ్ (సు.త.) యొక్క అనుగ్రహమని నమ్ముతాడు.

26) అంటే అల్లాహ్ (సు.త.) మార్గంలో ఖర్చు చేయటంలో లోభత్వం. చూడండి, 4:36-37.

**25.** వాస్తవానికి, మేము మా సందేశ హరులను స్పష్టమైన సూచనలనిచ్చి పంపాము. మరియు వారితో బాటు గ్రంధాన్ని అవతరింపజేశాము. మరియు మానవులు న్యాయశీలురుగా మెలగటానికి త్రాసును కూడా పంపాము [27] మరియు **ఇనుమును** కూడా ప్రసాదించాము. అందులో గొప్ప శక్తి ఉంది, మరియు మానవులకు ఎన్నో ప్రయోజనాలున్నాయి.[28] మరియు - చూడకుండానే తనకు, తన ప్రవక్తలకు ఎవడు సహాయకుడవుతాడో తెలుసుకోవటానికి - అల్లాహ్ (ఇదంతా) చేశాడు. నిశ్చయంగా, అల్లాహ్ మహా బలశాలి, సర్వ శక్తిమంతుడు.

لَقَدْ اَرْسَلْنَا رُسُلَنَا بِالْبَيِّنٰتِ
وَاَنْزَلْنَا مَعَهُمُ الْكِتٰبَ وَالْمِيْزَانَ
لِيَقُوْمَ النَّاسُ بِالْقِسْطِ ۚ وَاَنْزَلْنَا
الْحَدِيْدَ فِيْهِ بَاْسٌ شَدِيْدٌ وَّمَنَافِعُ
لِلنَّاسِ وَلِيَعْلَمَ اللّٰهُ مَنْ يَّنْصُرُهٗ
وَرُسُلَهٗ بِالْغَيْبِ ۗ اِنَّ اللّٰهَ قَوِيٌّ
عَزِيْزٌ ﴿٢٥﴾

**26.** మరియు వాస్తవంగా మేము నూ'హ్‌ను మరియు ఇబ్రాహీమ్‌ను పంపాము. మరియు వారిద్దరి సంతానంలో ప్రవక్త పదవినీ మరియు గ్రంథాన్ని ఉంచాము. కాని వారిసంతతిలో కొందరు మార్గదర్శకత్వం మీద ఉన్నారు, కాని వారిలో చాలామంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.

وَلَقَدْ اَرْسَلْنَا نُوْحًا وَّاِبْرٰهِيْمَ
وَجَعَلْنَا فِيْ ذُرِّيَّتِهِمَا النُّبُوَّةَ
وَالْكِتٰبَ فَمِنْهُمْ مُّهْتَدٍ ۚ وَكَثِيْرٌ
مِّنْهُمْ فٰسِقُوْنَ ﴿٢٦﴾

**27.** ఆ తరువాత చాలా మంది ప్రవక్తలను మేము వారి తరువాత పంపాము. మరియు మర్యమ్ కుమారుడు ఈసాను కూడా పంపాము మరియు అతనికి ఇంజీల్‌ను ప్రసాదించాము. మరియు అతనిని అనుసరించే వారి హృదయాలలో మేము జాలిని, కరుణను కలిగించాము, కాని సన్యాసాన్ని[29] వారే స్వయంగా కల్పించు

ثُمَّ قَفَّيْنَا عَلٰٓى اٰثَارِهِمْ بِرُسُلِنَا
وَقَفَّيْنَا بِعِيْسَى ابْنِ مَرْيَمَ وَاٰتَيْنٰهُ
الْاِنْجِيْلَ ۙ وَجَعَلْنَا فِيْ قُلُوْبِ الَّذِيْنَ
اتَّبَعُوْهُ رَاْفَةً وَّرَحْمَةً ۗ وَرَهْبَانِيَّةَ
ۨابْتَدَعُوْهَا مَا كَتَبْنٰهَا عَلَيْهِمْ اِلَّا

---

27) *మీ'జాన్:* అంటే త్రాసు - ఇక్కడ న్యాయం అని అర్థం.

28) **ఇనుము** వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. ఇది భూమిలో విస్తారంగా దొరుకుతుంది.

29) కఠోరమైన సన్యాసాన్ని వారే (క్రైస్తవులే) తమపై తాము విధించుకున్నారు. వారు ప్రాపంచిక జీవితానికి విలువ ఇవ్వలేదు. దీనిని ఖుర్ఆన్ ఖండిస్తుంది. చూడండి, **2:143.**

ابْتِغَآءَ رِضْوَانِ اللّٰهِ فَمَا رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا ۚ فَاٰتَيْنَا الَّذِيْنَ اٰمَنُوْا مِنْهُمْ اَجْرَهُمْ ۚ وَكَثِيْرٌ مِّنْهُمْ فٰسِقُوْنَ ﴿27﴾

కున్నారు. మేము దానిని వారిపై విధించ లేదు, కాని అల్లాహ్ ప్రసన్నతను పొందగోరి వారే దానిని విధించుకున్నారు, కాని వారు దానిని పాటించవలసిన విధంగా నిజాయితీతో పాటించ లేదు. కావున వారిలో విశ్వసించిన వారికి వారి ప్రతిఫలాన్ని ప్రసాదించాము. కాని వారిలో చాలా మంది అవిధేయులు (ఫాసిఖూన్) ఉన్నారు.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَاٰمِنُوْا بِرَسُوْلِهٖ يُؤْتِكُمْ كِفْلَيْنِ مِنْ رَّحْمَتِهٖ وَيَجْعَلْ لَّكُمْ نُوْرًا تَمْشُوْنَ بِهٖ وَيَغْفِرْ لَكُمْ ؕ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿28﴾

**28.** ఓ విశ్వాసులారా! అల్లాహ్ యందు భయ-భక్తులు కలిగి ఉండండి, మరియు ఆయన సందేశహరుణ్ణి విశ్వసించండి, ఆయన (అల్లాహ్) మీకు రెట్టింపు కరుణను ప్రసాదిస్తాడు మరియు వెలుగును ప్రసాదిస్తాడు, మీరు అందులో నడుస్తారు మరియు ఆయన మిమ్మల్ని క్షమిస్తాడు. మరియు అల్లాహ్ ఎంతో క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

لِّئَلَّا يَعْلَمَ اَهْلُ الْكِتٰبِ اَلَّا يَقْدِرُوْنَ عَلٰى شَيْءٍ مِّنْ فَضْلِ اللّٰهِ وَاَنَّ الْفَضْلَ بِيَدِ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿29﴾

**29.** అల్లాహ్ అనుగ్రహం మీద తమకు ఎలాంటి అధికారం లేదని మరియు నిశ్చయంగా, అనుగ్రహం కేవలం అల్లాహ్ చేతిలో ఉందని మరియు ఆయన తాను కోరిన వారికి దానిని ప్రసాదిస్తాడని, పూర్వ గ్రంథ ప్రజలు తెలుసుకోవాలి. మరియు అల్లాహ్ అనుగ్రహశాలి, సర్వోత్తముడు.

*****

---

*రాఫతన్* అంటే జాలి, కనికరం, దయ. *రుహ్బానియ్యహ్* అంటే త్యాగం, విడిచిపెట్టడం. అంటే ప్రాపంచిక విషయా లను త్యజించటం. అంటే సన్యాసత్వం స్వీకరించటం. ఇది వారే స్వయంగా కల్పించు కున్నారు. అల్లాహ్(సు.త.)దీనిని విధించ లేదు. వారు అల్లాహ్ (సు.త.)ను సంతోష పరచాలని దీనిని అవలంబించారు. కాని అల్లాహ్ (సు.త.) తాను చూపిన మార్గంపై నడిచే వారితోనే సంతోషపడతాడు. దానిలో క్రొత్త విషయాలను పుట్టించి వాటిని అవలంబించేవారితో కాదు.

***